తెలుగు డిజిటల్ దినపత్రిక

# సిరి

...People Voice | www.siridaily.com

మంగళవారం, జూన్ 24, 2025 | సంపుటి-1 సంచిక-194 పేజీలు- 13

The Largest Readers Local Digital Daily




తెలుగు డిజిటల్ దినపత్రిక
సిరి
...People Voice | www.siridaily.com
మంగళవారం, జూన్ 24, 2025
The Largest Readers Local Digital Daily

## ఇదేనా కాంగ్రెస్ తెచ్చిన మార్పు

- డీజిల్ పోయించలేని స్థితిలో రేవంత్ సర్కార్
- పల్లెల్లో పేరుకుపోయిన పారిశుద్ధ్యం
- కమీషన్లు ఇస్తేనే బిల్లులు మంజూరు
- వేతనాలు ఇవ్వకుండా సపాయి కార్మికులపై వేధింపులు
- వీధిలైట్లు పెట్టడానికి కూడా నిధులు లేవు
- మాజీ మంత్రి హరీష్ రావు

5



## శ్రీనివాస్ నిస్వార్థ నాయకుడు

- మాజీ మంత్రి హరీష్ రావు
- బీఆర్ఎస్ మంచి నాయకుని కోల్పోయాం
- ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి

5



### నాగులపల్లిలో..

# అంతుచిక్కని అడ్డు గోడలు!








### ప్రభుత్వ స్థలంలో ప్రహరీ నిర్మాణం

- కట్టేది ఎవరు? కట్టించేది ఎవరో తెలియని వైనం
- స్పష్టత ఇవ్వలేకపోతున్న రెవెన్యూ అధికారులు
- ఆ.. నిర్మాణ సంస్థ పనే అంటున్న స్థానికులు ?
- నాగులపల్లిలో మిస్టరీ గోడపై సిరి ప్రత్యేక కథనం

వివరాలు 3లో



రాజు తలచుకుంటే కానిది ఏదీ లేదన్న చందంగా అధికారుల తీరు కూడా అలాగే ఉంది.. వారు తలచుకుంటే మిస్టరీ లాంటి హిస్టరీలను తయారు చేయగలరని కొందరు అధికారులు నిరూపిస్తున్నారు.. ఇదంతా ఎందుకు చెప్పాల్సి వస్తుందంటే...ఎవరైనా ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేస్తే ఎవరు, ఎందుకు చేశారని ఆరా తీయవచ్చు. కానీ తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఈదుల నాగులపల్లిలో ప్రభుత్వ స్థలంలో భారీ ప్రహరీ గోడ నిర్మాణం జరుగుతోంది..ఇది ఎవరు నిర్మిస్తున్నారో ? ఎందుకు నిర్మిస్తున్నారో ? అర్థంగాని పరిస్థితి..స్థానికులు మాత్రం బడా సంస్థ నిర్మిస్తున్న గోడగా ఫిర్యాదు చేస్తున్నారు...రైల్వే స్టేషన్ నుండి కిలోమీటర్ల మేర మనుషులు కనిపించనంత ఎత్తులో ప్రహరీ గోడ నిర్మాణంలో అటు రెవెన్యూ శాఖ, ఇటు ఆర్అండ్బీ శాఖ అధికారులు విభిన్న కథనాలు చెబుతున్నారు.. ఇంతకీ అంతుచిక్కని ప్రహరీగోడ నిర్మాణంపై సిరి అందిస్తున్న ప్రత్యేక కథనం...

(ప్రత్యేక ప్రతినిధి /రామచంద్రాపురం-సిరిన్యూస్)

## నిన్ను చంపేస్తాం

- మెదక్ ఎంపీ రఘునందన్ రావుకి బెదిరింపులు
- పీపుల్స్ వార్ మావోయిస్టుల పేరుతో ఫోన్ కాల్

2





2

## విద్యా వ్యవస్థను పటిష్టం చేద్దాం

- ఎంఈఓలు ప్రతిరోజు కనీసం రెండు పాఠశాలలు తనిఖీ చేయాలి
- ఉపాధ్యాయులు వార్షిక విద్యా క్యాలెండర్‌ను పూర్తిగా అమలు చేయాలి
- పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచాలి
- సంగారెడ్డి కలెక్టర్ ప్రావీణ్య

### మాఫియా డాన్‌ల..

## మద్యం దందా!



### మాఫియాకు అడ్డాగా మారిన సంగారెడ్డి

- పల్లెల్లో జోరుగా బెల్టు షాపులు
- అధిక ధరలకు మద్యం అమ్మకాలు
- మద్యం ప్రియుల జేబులు గుల్ల చేస్తున్న వ్యాపారులు
- తనిఖీలకు వెళ్లే సిబ్బందికి బెదిరింపులు
- నెలనెలా మామూళ్లతో అధికారులు సైలెంట్
- కొత్త కలెక్టర్ చర్యలు చేపట్టేనా ?

4



# పంచాయతీల అభివృద్ధే లక్ష్యం



### తొమ్మిది థీమ్ లను ప్రామాణికంగా తీసుకోవాలి

- జిల్లాలో ప్రతి గ్రామం ఏదో ఒక థీమ్ లో అప్లై చేయాలి
- సమర్థవంతంగా పనిచేసేందుకు అవార్డులు తోడ్పడతాయి
- సిద్దిపేట కలెక్టర్ హైమావతి

**సిద్దిపేట జిల్లా, జూన్ 23 (సిరి న్యూస్) :** గ్రామ పంచాయతీల అభివృద్ధి యే లక్ష్యంగా అధికారులు పనిచేయాలని, అవార్డులు..రివార్డులు పనిచేసేందుకు ఎంతో తోడ్పాటు ఇస్తాయని జిల్లా కలెక్టర్ హైమావతి తెలిపారు. నేషనల్ పంచాయతీ అవార్డుల కొరకు జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు పోటీలో పాల్గొనాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. నేషనల్ పంచాయతీ అవార్డు కొరకు గ్రామ పంచాయతీల నుండి దరఖాస్తు చేసుకోవడం పై జిల్లా,మండల స్థాయి అధికారులకు సోమవారం సమీకృతం జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్ తో కలసి జిల్లా కలెక్టర్ శిక్షణా కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీల అభివృద్ధిలో పావర్టీ ఫ్రీ అండ్ లైవ్ లీ హుడ్స్ పంచాయితీ, హెల్తీ పంచాయత్, చైల్డ్ ఫ్రెండ్లీ పంచాయత్, వాటర్ సఫిసియంట్ పంచాయత్, క్లీన్ అండ్ గ్రీన్ పంచాయత్, సెల్ఫ్ సఫిసియంట్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఇన్ పంచాయత్, సోషల్లీ సెక్యూర్డ్ పంచాయత్, పంచాయత్ విత్ గుడ్ గవర్నెన్స్,ఉమెన్ ఫ్రెండ్లీ పంచాయతీ ఈ తొమ్మిది థీమ్ లను ప్రామాణికంగా తీసుకుని,జిల్లాలో ప్రతి గ్రామం ఏదో ఒక థీమ్ లో అప్లై చేయాలని కోరారు. థీమ్స్ వైస్ డేటా లిస్టు పెట్టుకొని నింపాలని,వీటి ప్రతి హార్డ్ కాపీపై పంచాయతీ సెక్రెటరీ, ఎంపీడీవో,ఎంపీవో అందరి సహకారం ఉండాలని,జిల్లా అధికారులు ఆయా డేటా ను విషయాలను అందించాలని, డేటాను అత్యంత నిబద్ధతతో పారదర్శకంగా ప్రశ్నలకు సమాధానము ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓ రమేష్,డిఆర్డిఓ జయదేవ్ ఆర్య,డిపిఓ దేవకీదేవి, హౌసింగ్ పీడీ దామోదర్ రావు,ఎంపీడీవోలు, ఎంపిఓలు,ఎంఈఓలు, ఏపీఎంలు తదితరులు పాల్గొన్నారు.

#### నాణ్యమైన విద్య అందించాలి

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉపాధ్యాయులు నాణ్యమైన విద్య అందించాలని జిల్లా కలెక్టర్ హైమావతి కోరారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో విద్యాశాఖ అధికారులతో బడిబాట, వేసవి కాలంలో జరిగిన ఉపాధ్యాయ శిక్షణ, పాఠ్య పుస్తకాల పంపిణీ, యూనిఫామ్ పంపిణీ, పదవతరగతిలో సాధించిన ఫలితాలు తదితర అంశాలపై విద్యాశాఖ అధికారులతో సమీక్షించారు. ఉపాధ్యాయులందరూ సమయపాలన పాటిస్తూ, విద్యార్థులకు కృత్యాధార బోధన నిర్వహిస్తూ, క్లిష్టమైన అంశాలు సులువుగా అర్ధమయ్యేలా, ముఖ్యంగా ప్రాథమిక స్థాయి విద్యార్థులలో అభ్యాసనా ఫలితాల ఆధారిత బోధన నిర్వహంపబడేలా దిశానిర్దేశం చేశారు.ఈ విషయాల పట్ల మండల విద్యాధికారులు,కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు,తగు రీతిలో సమీక్షలు నిర్వహిస్తూ ఖచ్చితమైన మానిటరింగ్ పోటోకాల్స్ పాటించాలని, ఈ విషయం పట్ల ఎలాంటి నిర్లక్ష్యం దృష్టికి వచ్చినా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ సమావేశంలో డిఐఈఓ రవీందర్రెడ్డి,డిఈఓ శ్రీనివాస్ రెడ్డి, సమగ్రశిక్షణ కోఆర్దినేటర్లు,మండల విద్యాధికారులు పాల్గొన్నారు.



# నిన్ను చంపేస్తాం

### మెదక్ ఎంపీ రఘునందన్ రావుకి బెదిరింపులు



**ఉమ్మడి మెదక్ బ్యూరో ( సిరి న్యూస్) :** బీజేపీ మెదక్ ఎంపీ ర ఘున ంద న్రావుని చంపేస్తామని పీపుల్స్ వార్ మావోయిస్టుల పేరుతో ఫోన్ చేసి బెదిరించారు. సోమవారం సాయంత్రంలోగా చ ంపుతామ ంటూ ఎంపీని హెచ్చరించారు. తాను మధ్యప్రదేశ్కి చెందిన మావోయిస్టునని బెదిరింపులకు పాల్పడ్డాడు.బీజేపీ మెదక్ ఎంపీ రఘునందన్రావుని చంపేస్తామని పీపుల్స్ వార్ మావోయిస్టుల పేరుతో ఫోన్ చేసి బెదిరించారు. సోమవారం సాయంత్రంలోగా చంపుతామంటూ ఎంపీని హెచ్చరించారు. తాను మధ్యప్రదేశ్కి చెందిన మావోయిస్టునని ఓ ఆగంతకుడు ఫోన్లో బెదిరింపులకు పాల్పడ్డాడు. అయితే ఆ ఫోన్ కాల్ని రఘునందన్రావు పీఏ ఎత్తాడు. 9121433529 74 నంబర్ నుంచి ఫోన్ కాల్ వచ్చింది. దమ్ముంటే కాపాడుకోండి అంటూ రఘునందన్ని ఆగంతకుడు బెదిరించాడు. ఈ సంఘటన స్థానికంగా కలకలం సృష్టించింది. సోమవారం మేడ్చల్ జిల్లాలోని దమ్మాయిగూడలో రఘునందన్ రావు పర్యటించారు. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఎంపీ పాల్గొన్నారు. ఈ సమయంలోనే రఘునందన్రావుకి ఆగంతకుడి నుంచి ఫోన్ వచ్చింది. వెంటనే రఘునందన్ రావు అప్రమత్తమై తెలంగాణ డీజీపీ జితేందర్కి, సంగారెడ్డి ఎస్పీకి, ఇతర ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. రఘునందన్ రావు ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కాల్ నెంబర్ ఆధారంగా విచారణ చేస్తున్నారు. ఎక్కడ నుంచి ఈ కాల్ వచ్చిందనే దానిపై పోలీసులు ఆరా తీస్తున్నారు. ఈ విషయంపై బీజేపీ అగ్రనేతలు ఎంపీ రఘునందన్రావుకి ఫోన్ చేసి వివరాలు అడిగి తెలుసుకుంటున్నారు.

# విద్యా వ్యవస్థను పటిష్టం చేద్దాం

### సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య




- ఎంఈఓలు ప్రతిరోజు కనీసం రెండు పాఠశాలలు తనిఖీ చేయాలి
- ఉపాధ్యాయులు వార్షిక విద్యా క్యాలెండర్ను పూర్తిగా అమలు చేయాలి
- స్కూల్ ఎడ్యుకేషన్ యాప్ లో వివరాలు నమోదు చేయాలి

**సంగారెడ్డి ప్రతినిధి, జూన్ 23 (సిరి న్యూస్) :** బడిబాట కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచాలని , అదే విధంగా విద్యా వ్యవస్థను పటిష్టం చేయాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. సోమవారం జిల్లాలోని ఎంఈఓ లు కస్తూరిబా పాఠశాలల ప్రత్యేక అధికారులతో కలెక్టర్ బడిబాట కార్యక్రమం, మన ఊరు మనబడి, పాఠశాల విద్య పటిష్టత కోసం తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యాశాఖ అధికారులను ఉద్దేశించి మాట్లాడారు. జిల్లాలోని అన్ని గ్రామాలలో పట్టణాలలో ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు , విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించి వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు వార్షిక విద్యా క్యాలెండర్ను పూర్తిగా అమలు చేయాలి. తనిఖీలకు వెళ్ళినప్పుడు సమస్యలను విద్యార్థులను స్వయంగా అడిగి తెలుసుకోవాలని సూచించారు. బడి ఈడు పిల్లలందరూ ప్రభుత్వ పాఠశాలకు వచ్చేలా ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు ఎన్ఈవోలు కృషి చేయాలన్నారు. ఆర్థిక పరిస్థితుల కారణంగా మధ్యలో చదువు కొనడం ఆపివేసే బాలికలను ఆయా మండలాలలోనూ కస్తూరిబా పాఠశాలల్లో చేర్పించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం విద్యా వ్యవస్థ పటిష్టత కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నందున క్షేత్రస్థాయిలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పథకాలను ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా అమలు చేయాల్సిన బాధ్యత మండల విద్యాధికారులది అన్నారు. ఎంఈఓ లో ప్రతిరోజు కనీసం రెండు పాఠశాలల ను తనిఖీ చేయాలన్నారు. పాఠశాలలో ఉపాధ్యాయుల పనితీరు, విద్యార్థుల హాజరు శాతం ఉపాధ్యాయుల బోధన కు విద్యార్థులు ఈ విధంగా సన్నద్ధమవుతున్నారు తదితర విషయాలను గమనించి ప్రతిరోజు స్కూల్ ఎడ్యుకేషన్ యాప్ లో ఎంఈఓ లు పాఠశాలల తనిఖీ వివరాలు నమోదు చేయాలన్నారు. పాఠశాలల్లో వంట పాత్రలు కొనుగోలు కోసం వచ్చిన నిధులతో నూతన పాత్రలు కొనుగోలు చేయాలని సూచించారు. మన ఊరు మనబడి కార్యక్రమంలో చేపట్టిన పనులు అసంపూర్తిగా ఉన్నచోట వెంటనే పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మన ఊరు మనబడి లో పెండింగ్లో ఉన్న పనులను ప్రాధాన్యత క్రమంలో పూర్తయ్యేలా చూడాలన్నారు. కస్తూర్బా గాంధీ విద్యాలయాలలో అసంపూర్తిగా ఉన్న సీట్లను భర్తీ చేయాలని సూచించారు. పదవ తరగతి పాసైన విద్యార్థులు ప్రభుత్వ కళాశాలలో ఏ విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటివరకు 3429 మంది విద్యార్థులు వివిధ కళాశాలలో చేరినట్లు తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను సద్వినియోగం చేసుకొని విద్యావ్యవస్థ పటిష్టత కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి గోవిందరావు, టీజీఈడబ్ల్యుఐడీసీ అధికారి శ్రీనివాస్ రెడ్డి , ఎంఈఓ , సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## నాగులపల్లిలో..



# అంతుచిక్కని అడ్డు గోడలు!

## ప్రభుత్వ స్థలంలో కిలో మీటర్ల మేర ప్రహారీ నిర్మాణం

- కట్టేది ఎవరు? కట్టించేది ఎవరో తెలియని వైనం
- స్పష్టత ఇవ్వలేకపోతున్న రెవెన్యూ అధికారులు
- ఆ.. నిర్మాణ సంస్థ పనే అంటున్న స్థానికులు ?
- నాగులపల్లిలో మిస్టరీ గోడపై సిరి ప్రత్యేక కథనం

రాజు తలచుకుంటే కానిది ఏదీ లేదన్న చందంగా అధికారుల తీరు కూడా అలాగే ఉంది..వారు తలచుకుంటే మిస్టరీ లాంటి హిస్టరీలను తయారు చేయగలరని కొందరు అధికారులు నిరూపిస్తున్నారు.. ఇదంతా ఎందుకు చెప్పాల్సి వస్తుందంటే...ఎవరైనా ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేస్తే ఎవరు, ఎందుకు చేశారని ఆరా తీయవచ్చు. కానీ తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధి లోని ఈదుల నాగులపల్లిలో ప్రభుత్వ స్థలంలో భారీ ప్రహారీ గోడ నిర్మాణం జరుగుతోంది..ఇది ఎవరు నిర్మిస్తున్నారో ? ఎందుకు నిర్మిస్తున్నారో ? అర్థంగాని పరిస్థితి..స్థానికులు మాత్రం బడా సంస్థ నిర్మిస్తున్న గోడగా ఫిర్యాదు చేస్తున్నారు...రైల్వే స్టేషన్ నుండి కిలోమీటర్ల మేర మనుషులు కనిపించనంత ఎత్తులో ప్రహారీ గోడ నిర్మాణంలో అటు రెవెన్యూ శాఖ, ఇటు ఆర్అండ్బీ శాఖ అధికారులు విభిన్న కథనాలు చెబుతున్నారు.. ఇంతకీ అంతుచిక్కని ప్రహారీగోడ నిర్మాణంపై సిరి అందిస్తున్న ప్రత్యేక కథనం...

(ప్రత్యేక ప్రతినిధి /రామచంద్రాపురం-సిరిన్యూస్)

సంగారెడ్డి జిల్లా తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఈదుల నాగులపల్లిలో ఓ భారీ ప్రహారీ నిర్మాణం పలు చర్చలకు దారి తీస్తోంది. రేడియల్ రోడ్డు నంబర్ 7 కి రెండు వైపులా దాదాపు 2 కిలో మీటర్ల మేర నిర్మిస్తున్న ప్రహారీ అంతు చిక్కని విషయంగా మారింది. కొల్లూర్ ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్డు నుండి కొండకల్ వైపు వెళ్లే ఈ రేడియల్ రోడ్డులో ఈదుల నాగులపల్లి గ్రామం ఉంది. గ్రామ శివారు లోని రైల్వే స్టేషన్ నుండి కిలో మీటర్ల మేర భారీ ప్రహారీ నిర్మాణాన్ని చేపట్టారు. మనుషులు కనిపించని ఎత్తులో ఇలా కిలో మీటర్ల పరిధిలో కాంపౌండ్ వాల్ నిర్మించే విషయంలో సర్వత్ర ఆరోపణలు వినిపిస్తున్నాయి. రేడియల్ రోడ్డు నుండి రైల్వే స్టేషన్ కూడా కనిపించకుండా ఈ నిర్మాణాలు చేస్తుండడం, స్థానిక గ్రామస్తులకు దీనిపై సమాచారం కూడా ఇవ్వకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అసలు ఆ భారీ ప్రహారీ నిర్మాణాన్ని ఎవరు నిర్మిస్తున్నారు ? ఎందుకోసం కడుతున్నారనే ప్రశ్నలకు ఎలాంటి సమాధానాలు దొరకడం లేదు. ఇదిలా వుండగా సదరు కాంపౌండ్ వాల్ ఓ ప్రఖ్యాత నిర్మాణ సంస్థ కోసమేననే ఆరోపణలు గట్టిగా వినిపిస్తున్నాయి. ఇదే ఆరోపణపై స్థానికులు రెవెన్యూ అధికారులకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదులు సైతం చేశారు.



### అధికారుల పొంతన లేని సమాధానాలు...


ఈదుల నాగులపల్లిలో నిర్మాస్తున్న ఈ భారీ కాంపౌండ్ వాల్ విషయమై రామచంద్రాపురం రెవెన్యూ అధికారులను వివరణ కోరగా పొంతన లేని సమాధానాలు వెలువడుతున్నాయి. ఓసారి రైల్వే శాఖ నిర్మిస్తోందని మరోసారి ఆర్అండ్బీ అధికారులదని పూటకో మాట మారుస్తున్నారు. రేడియల్ రోడ్డుకు రెండు వైపులా ప్రభుత్వ స్థలం ఉండగా కొంత రైల్వే ఆధీనంతో ఉన్న భూమి కూడా ఉంది. కాగా నాగులపల్లి, కొండకల్ శివారులో ఓ నిర్మాణ సంస్థ వందల ఎకరాలు సేకరించగా పొజిషన్ విషమంలో పలు సమస్యలు తలెత్తాయి. ఈ క్రమంలో భారీ ప్రహారీ నిర్మాణాలను అకస్మాత్తుగా ప్రారంభించడం, ఈ విషయంలో అధికారులు కూడా చూసి చూడనట్లు వ్యవహరించడం పలు అనుమానాలకు తావిస్తోంది.





### ఫిర్యాదు చేసినా.. ఫలితం శూన్యం..

ఈదుల నాగులపల్లిలో నిర్మిస్తున్న కాంపౌండ్ వాల్ విషయంలో గ్రామస్తులు కొంతమంది తహసీల్దార్ సంగ్రామ్ రెడ్డికి చాలాసార్లు ఫిర్యాదు చేశారు. కానీ అధికారుల నుండి ఎలాంటి స్పందన లేదని, ప్రహారీ నిర్మాణం పూర్తి కావచ్చిందని ఫిర్యాదుదారులు వాపోయారు. కాంపౌండ్ వాల్ నిర్మాణాల విషయంపై రెండు నెలలుగా లిఖిత పూర్వక ఫిర్యాదు చేసినా ఏ ఒక్క అధికారి అటు వైపు చూసిన పాపాన పోలేదని వారు చెబుతున్నారు. రైల్వే స్టేషన్‌కు వెళ్లే దారి కూడా లేకుండా భారీ గోడలు నిర్మిస్తున్నారని, ఓ నిర్మాణ సంస్థ పేరును కూడా ప్రస్తావించి ఫిర్యాదు చేయడం గమనార్హం. జిల్లా కలెక్టర్ దృష్టికి కూడా ఈ విషయాన్ని తీసుకెళ్లామని అయినా నాగులపల్లిలో ప్రహారీ నిర్మాణాలపై స్పష్టత లేదని పేర్కొన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి నాగులపల్లిలో నిర్మిస్తున్న భారీ ప్రహారీ గోడ విషయంలో చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.


16/04/2025

Copy to: 1) Telangana CS
2) HYDRAA Commissioner
3) Collector SangaReddy
4) RDO SangaReddy

S. Raju

On 16/4/25






## మాఫియా డాన్‌ల..

# మద్యం దందా!

కాపురాలను కూల్చే మద్యం.. మాఫియా డాన్‌లకు ఆదాయ వనరుగా మార్చింది..ఎక్సైజ్ అధికారుల అండదండలతో ప్రైవేట్ మద్యం దుకాణాలకు తలుపులు బార్లా తెరిచారు.. మద్యం వ్యాపారాన్ని ప్రతి గ్రామానికి విస్తరించేలా సహకరిస్తున్నారు..సంగారెడ్డి జిల్లాలో ఏర్పాటు చేసిన మద్యం దుకాణాలకు అనుబంధంగా బెల్టు షాపులను ఏర్పాటు చేసుకొని వ్యాపారం చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా వేల సంఖ్యలో బెల్టు షాపులు ఉన్నట్లు సమాచారం. పల్లెటూర్లలో తెల్లవారు జామున 5 గంటల నుంచి రాత్రి నిద్రపోయే వరకు మద్యం విక్రయాలు జరుగుతున్నాయి. మాయదారి మందు మా కాపురాలు కొల్లగొడుతుందని మహిళలు వాపోతున్నారు.. ఎవరైనా అధికారి దాడులు నిర్వహిస్తే నెలనెలా మామూళ్ళు ఇస్తున్నాం..ఎందుకు దాడులు చేస్తున్నారని బెదిరింపులకు గురి చేస్తున్నట్లు తెలిసింది. జిల్లాలో మద్యం మాఫియా నీడలో ఎక్సైజ్ అధికారులు సేదతీరుతున్నా జిల్లా కలెక్టర్ గానీ, సంబంధిత శాఖ ఉన్నతాధికారులు గానీ పట్టించుకోక పోవడం విడ్డూరంగా ఉంది..

### మాఫియాకు అడ్డాగా మారిన సంగారెడ్డి

- పల్లెల్లో జోరుగా బెల్టు షాపులు
- అధిక ధరలకు మద్యం అమ్మకాలు
- మద్యం ప్రియుల జేబులు గుల్ల చేస్తున్న వ్యాపారులు
- తనిఖీలకు వెళ్లే సిబ్బందికి బెదిరింపులు
- నెలనెలా మామూళ్లతో అధికారులు సైలెంట్
- కొత్త కలెక్టర్ చర్యలు చేపట్టేనా ?

**సంగారెడ్డి ప్రతినిధి-సిరిన్యూస్:** సంగారెడ్డి జిల్లాలో మద్యం వ్యాపారాల మాఫియా సామ్రాజ్యంగా మారింది. అడ్డుకోవాల్సిన అధికార యంత్రాంగం చేష్టలూడిగి చూస్తోంది. దుకాణాల్లో విక్రయించాల్సిన మద్యం డోర్ డెలివరీ చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. జిల్లాలో ఓ లిక్కర్ డాన్ మద్యం మాఫీయాపై ఆధిపత్యం చలాయిస్తున్నట్లు ఆరోపణలు వస్తు న్నాయి. లిక్కర్ వ్యాపారంలో ఆరితేరిన ఆయన ఎక్సైజ్ శాఖ అధికా రులను గుప్పిట్లో పెట్టుకొని అడ్డగోలు దందాకు ఎగబడుతున్నట్లు విమర్శలు వస్తున్నాయి. అధికారుల అండదండలతోనే అనధికారికంగా మద్యం దందా నడుస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. కళ్లముందే బెల్ట్ షాపులను నిర్వహిస్తున్నా.. అటువైపు కన్నెత్తి చూడని అధికారుల తీరుపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. బెల్ట్ షాపుల్లో విక్రయిస్తున్నందంతా అసలైన మద్యం అనుకుంటే ఎక్సైజ్ శాఖ అధికారుల భ్రమగానే చెప్పవచ్చు. బెల్ట్ మాటున ఛౌకగా దొరికే దేశీదారు మద్యం విచ్చలవిడిగా అమ్మకాలు జరుపుతున్నారనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. బెల్ట్‌షాపుల్లో మద్యాన్ని అమ్ముతున్నట్లు చూపుతునే దేశీదా రు మద్యాన్ని గుట్టుచప్పుడు కాకుండా విక్రయిస్తున్నారు. ఎందుకంటే దేశీదారు మద్యం అమ్మకాలతో ఎక్కువ లాభాలు రావడమే అసలు కారణమని చెబుతున్నారు. ప్రధానంగా మహారాష్ట్ర సరిహద్దు జిల్లాగా ఉండడంతో దేశీదారు మద్యం అమ్మకాలు జోరుగా జరుగుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. మందుబాబులకు కూడా తక్కువ ఖర్చుతోనే ఎక్కువ కిక్ రావడంతో దేశీదారు మద్యానికి భారీ డిమాండ్ ఏర్పడుతోందని తెలుస్తోంది.

### మందుబాబుల నిలువు దోపిడీ..

వైన్ షాపులను దక్కించుకుంటున్న వ్యాపారీ లక్షల్లో పెట్టిన పెట్టుబడులు తిరిగి రాబట్టుకునేందుకు అడ్డదారుల్లో సంపాదనకు ఎగబడుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. గ్రామాల్లో బెల్ట్ షాపులను ఏర్పా టు చేస్తూ హోల్‌సెల్‌గా మద్యాన్ని అధిక ధరలకు విక్రయిస్తూ అందిన కాడికి దండుకుంటున్నారు. ఒక్కో బాటిల్‌పై రూ.20 నుంచి రూ.50 వరకు అదనంగా వసూలు చేస్తూ మందుల బాబులను నిలువు దోపిడీ చేస్తున్నారు. అధిక ధరలతో పాటు కల్తీ మద్యాన్ని అంటగడుతూ మందుబాబుల ఒళ్లు గుల్ల చేస్తున్నారు. భయంకరమైన వ్యాధుల బారిన పడడంతో ఎన్నో కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఇంత జరుగుతున్నా ఎక్సైజ్ శాఖ అధికారులు కళ్లు మూసుకోవడంపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

### పల్లెల్లో వీడీసీలకు వాటాలు

బెల్ట్‌షాపుల్లో మద్యం విక్రయాలకు ఎలాంటి ఆటంకాలు కలుగకుండా గ్రామ అభివృద్ధి కమిటీ (వీడీసీ)లకు నెలనెలా వాటాలతో ఎరవేస్తున్నారు. లిక్కర్ మాఫియా తమ వైన్స్‌ల నుంచి మద్యాన్ని కొనుగోలు చేస్తే ఎలాంటి ఇబ్బందులు ఉండవని అభయం ఇవ్వడంతో ఆయన మద్యం దుకాణాల నుంచే బెల్ట్‌షాపులకు మద్యాన్ని తరలిస్తున్నారు. ఒకవేళ కాదు కూడదు అంటే ఎక్సైజ్, పోలీసు అధికారులు దాడులు చేసి ముప్పుతిప్పలు పెట్టడం జరుగుతుంది. ఒక్కో బెల్ట్‌షాపుకు నెలకు వేలాది రూపాయలు వీడీసీలకు చెల్లిస్తున్నారంటే ఏ స్థాయిలో అక్రమ దందా సాగుతుందో అర్థమవుతోంది. వాస్తవంగా ప్రభుత్వం నిర్ణయించిన ధరకే మద్యాన్ని విక్రయిస్తే ఇదంతా ఎక్కడ నుంచి చెల్లిస్తున్నారో ఎక్సైజ్ అధికారులకే తెలియాలి మరి.









# ఇదేనా కాంగ్రెస్ తెచ్చిన మార్పు

- డీజిల్ పోయించలేని స్థితిలో రేవంత్ సర్కార్
- పల్లెల్లో పేరుకుపోయిన పారిశుద్ధ్యం
- కమీషన్లు ఇస్తేనే బిల్లులు మంజూరు
- వేతనాలు ఇవ్వకుండా సఫాయి కార్మికులపై వేధింపులు
- వీధిలైట్లు పెట్టడానికి కూడా నిధులు లేవు
- మాజీ మంత్రి హరీష్ రావు



**నర్సాపూర్, జూన్ 23 (సిరిన్యూస్) :** గ్రామ పంచాయతీలలో చెత్తను తీసుకెళ్లే ట్రాక్టర్లలో కనీసం డీజిల్ కూడా పోయించలేని దుస్థితిలో కాంగ్రెస్ సర్కార్ ఉందని, దీంతో పల్లెల్లో పారిశుధ్యం అటకెక్కిందని... ఇదేనా కాంగ్రెస్ తెచ్చిన మార్పు అని.. బీఆర్ఎస్ మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్‌రావు విమర్శించారు. సోమవారం ఆయన నర్సాపూర్ మండలం చిప్పల్ తుర్తి గ్రామ పంచాయతీని స్థానిక ఎమ్మెల్యే సునీతారెడ్డితో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా పంచాయతీలో డీజిల్ లేక మూలనపడ్డ ట్రాక్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా హరీష్‌రావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చెప్పిన మార్పు పల్లెలను చూస్తే అర్థమవుతుందని ఎద్దేవా చేశారు. సఫాయి కార్మికులకు మూడు నెలల నుంచి జీతాలు కూడా ఇవ్వడం లేదని, గ్రామాల్లో కనీసం వీధి లైట్లు పెట్టడానికి కూడా డబ్బులు లేవని అధికారులు చెబుతున్నారని విమర్శించారు. మీరు తిరగడానికి హెలికాప్టర్ లో ఇంధనం పోయడానికి డబ్బులు ఉంటాయి గానీ ట్రాక్టర్లలో డీజిల్ పోయడానికి డబ్బులు లేవా అని ప్రశ్నించారు. కాంట్రాక్టర్ల నుంచి 10-20 శాతం కమీషన్ వస్తేనే డబ్బులు రిలీజ్ చేస్తున్నారని ఆరోపించారు. సీఎం రేవంత్ నెలకు ఒకసారి కూడా సచివాలయానికి పోవడం లేదని, హైదరాబాద్ నుంచి ఢిల్లీకి తిరగడమే రేవంత్ కి సరిపోతుందన్నారు. పంచాయతీలలో ట్రాక్టర్ కి కనీసం సర్వీసింగ్ చేసే పరిస్థితి లేదని, చివరికి డీజిల్ కి కూడా డబ్బులు లేక తాళాలు ఎంపీడీవోకి అప్పచెప్పినట్లు తెలిపారు. గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని తేవాలని కేసీఆర్ రాష్ట్రంలోని ప్రతి గ్రామపంచాయతీకి ట్రాక్టరు, ట్రాలీ ఇచ్చి ఇంటింటికీ చెత్త బుట్టలిచ్చి, డంప్ యార్డులు నిర్మించి స్వచ్ఛమైన పల్లెలుగా తయారు చేశారన్నారు. మార్పు అంటే కేసీఆర్ ఇచ్చిన ట్రాక్టర్లకు డీజిల్ పోయకపోవడమేనా? ఇదేనా మీరు తెచ్చిన మార్పు? అని ప్రశ్నించారు. వర్షాకాలం వచ్చింది.. అంటు రోగాలు వ్యాపిస్తాయి..చెత్త సేకరణ జరగకపోతే దోమలు పెరిగి మలేరియా, డయేరియా లాంటి రోగాలు వస్తాయని, దీనికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం బాధ్యత వహించాలన్నారు. పంచాయతీలో పనిచేస్తున్న సెక్రెటరీని అడుగుతే భయపడుతూ.. ఇప్పటివరకు 80 వేల రూపాయల తన సొంత నిధులను గ్రామపంచాయతీకి ఖర్చులు పెట్టినట్లు చెప్పారని అన్నారు. కనీసం గ్రామాల్లో వీధి దీపాలు పెట్టలేని పరిస్థితి ఈ ప్రభుత్వానిదని విమర్శించారు. సీఎం రేవంత్ పాలనలో బీఆర్ఎస్ నేతలపై అక్రమ కేసులు, దొంగ కేసులు పెట్టడమే సరిపోతుందని ఆరోపించారు. రాష్ట్రంలో పాలన అస్తవ్యస్థంగా మారిందని, ఎప్పుడూ జూబ్లీహిల్స్ ప్యాలెస్, కమాండ్ కంట్రోల్ రూమ్ లో కూర్చుంటే మీకు సమస్యలు ఎలా తెలుస్తాయని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.





# శ్రీనివాస్ నిస్వార్థ నాయకుడు

- మాజీ మంత్రి హరీష్ రావు
- జక్కపల్లి గ్రామస్తులు, బీఆర్ఎస్ మంచి నాయకుని కోల్పోయాం
- ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి
- హరీష్ రావు చేతుల మీదుగా మాజీ సర్పంచ్ శ్రీనివాస్ విగ్రహావిష్కరణ

**నర్సాపూర్, జూన్ 23 (సిరి న్యూస్) :** నేటి ఆధునిక ప్రపంచంలో సంపాదన కోసం అక్రమ ఆస్తులను కాపాడుట కోసం వ్యాపారాల మనుగడ కోసం వారి సంపాదన కోసం నాయకుడిగా వెలుగుతున్న ఈ రోజులలో ప్రజల కోసం నిస్వార్థంగా పనిచేసే నాయకులు కనిపించరు. కానీ ఒక నాయకుడు మూడు మూడుసార్లు సర్పంచ్ గా చేసి ప్రజల కోసం నిస్వార్థంగా పనిచేసిన నాయకుడు జక్కపల్లి గ్రామస్తుడైన మాజీ సర్పంచ్ కీర్తిశేషులు స్వర్గీయులు దుప్తల శ్రీనివాస్ విగ్రహ ఆవిష్కరణ సోమవారం హరీష్ రావు మరియు ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి చేతుల మీదుగా జరిగింది ఈ విగ్రహ దాత తన మిత్రుడైన సంధ్యారాణి శత్రు నాయక్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు హరీష్ రావు మాట్లాడుతూ మూడు పర్యాయాలుగా సర్పంచిగా అవ్వడం అంటే మామూలు విషయం కాదు అలాంటి వ్యక్తి ఎంత మంచి వారై ఉంటారో మీ అందరిని చూస్తే తెలుస్తుంది . నర్సాపూర్ రెవెన్యూ డివిజన్ కోసం బాగా పోరాటం చేసిన వ్యక్తి శ్రీనివాస్ తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొని సిపిఎం పార్టీ నుండి టిఆర్ఎస్ పార్టీలోకి వచ్చి ఇంత కష్టపడి మంచి పేరు తెచ్చుకున్నాడని బీ ఆర్ ఎస్ పార్టీ మంచి నాయకుని కోల్పోయిందని అన్నారు తన కుటుంబ సభ్యులకు టిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ శ్రీనివాస్ విగ్రహావిష్కరణకు ఇంతమంది రావడం అంటే ఆయన వ్యక్తిత్వం ఎలాంటిదో అర్థమవుతుంది. పార్టీలకు అతీతంగా ప్రజలు వచ్చారని ఎటువంటి స్వార్థం లేకుండా ప్రజల కోసం పనిచేసిన వ్యక్తి ఇప్పుడు మన మధ్య లేకపోవడం బిఆర్ఎస్ పార్టీకి, జక్కపల్లి గ్రామస్తులకు తీరని లోటు అని అన్నారు ఆయన ఆశయాలు నెరవేర్చుటకు టిఆర్ఎస్ పార్టీ కృషి చేస్తుందని కుటుంబ సభ్యులకు చెప్పారు ఈ కార్యక్రమంలో మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి ఎమ్మెల్సీ యాదవ రెడ్డి మాజీ గ్రంథాలయ చైర్మన్ చంద్ర గౌడ్, జడ్పిటిసిలు ఎంపీటీసీలు వివిధ మండలాల అధ్యక్షులు సర్పంచులు నాయకులు ప్రజలు పాల్గొన్నారు.



# నియోటిస్ కార్మికులకు భారీ వేతన ఒప్పందం



▪ కాట శ్రీనివాస్ గౌడ్

**పటాన్ చెరువు, జూన్ 23 (సిరి న్యూస్) :** పటాన్‌చెరు మండలం పాశం మైలారం గ్రామం లోని నియోటిస్ పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికుల శ్రేయస్సు కోసం, ఐఎన్టియుసి నియోటిస్ పరిశ్రమ అధ్యక్షుడు కాట శ్రీనివాస్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్. చంద్రశేఖర్ తో కలిసి పరిశ్రమ యాజమాన్యంతో చర్చలు జరిపారు. ఈ చర్చల ఫలితంగా గతంలో రూపాయలు 6,750గా ఉన్న కనీస వేతనం ప్రతి కార్మికుడికి రూపాయలు 7,400కి పెంచేలా మెరుగైన వేతన ఒప్పందం కుదిరింది. ఇది కార్మికుల శ్రమకు గౌరవం కల్పించేలా, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేలా ఉండనుంది. వేతన ఒప్పందం విజయవంతం అయిన నేపథ్యంలో నియోటిస్ పరిశ్రమ యూనియన్ బాడీ సభ్యులు కాట శ్రీనివాస్ గౌడ్ నివాసానికి వెళ్లి, ఆయనను ఘనంగా సన్మానించి, కార్మికుల సంక్షేమం కోసం ఆయన చేసిన కృషికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా కాట శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ: "కార్మికులు శ్రమిస్తున్న ప్రతి నీటి బొట్టు విలువైనది. వారికి న్యాయం జరిగేలా, గౌరవంగా జీవించేందుకు సాధికారత కలిగేలా ఐ ఎన్ టి యు సి ద్వారా కృషి కొనసాగుతూనే ఉంటుందన్నారు.కార్మికుల సమస్యలు పరిష్కారం కోసంvఎప్పుడూ ముందుంటాను అని చెప్పారు.



# ఘనంగా శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి



**గుమ్మడిదల రూరల్, జూన్ 23 (సిరి న్యూస్) :** భారతీయ జనసంఘ్ పార్టీ వ్యవస్థపాకుడు డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ బలిదాస్ దివన్ సందర్భంగా గుమ్మడిదల మండల పరిధిలోని కనుకుంట గ్రామంలో బిజెపి పార్టీ జిల్లా కౌన్సిల్ సభ్యుడు పలుగు గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో మొక్కలు నాటారు అనంతరం ఆయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ఆదేశాల మేరకు ఏక్ దేశ్ మే దో నిశాన్ దో ప్రధాన్ దో విధాన్ నహి చలాగే అంటూ సమైక్య భారతం కోసం ప్రాణాలను తృణప్రాయంగా త్యాజించిన భారతమాత ముద్దుబిడ్డ జనసంఘ్ వ్యవస్థాపకులు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ బలిదాస్ దివాన్ సందర్భంగా మరియు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పరిపాలన 11 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా గుమ్మడిదల మండలం కనుకుంట గ్రామంలో మొక్కలు నాటడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యుడు పలుగు గోవర్ధన్ రెడ్డి బూత్ అధ్యక్షులు సాయిరాం రెడ్డి సీనియర్ నాయకులు నరసింహ అనిల్ రెడ్డి జుర్రు కుమార్ జైపాల్ రెడ్డి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇళ్లను త్వరితగతిన పూర్తిచేసుకోవాలి

▪ గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి. అంజయ్య

**రాయికోడ్, జూన్23 (సిరి న్యూస్):** ఇల్లు లేని కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్ల ను లబ్దిదారులు నాణ్యతగా త్వరితగతిన నిర్మించుకోవాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి.అంజయ్య పేర్కొన్నారు. రాయికోడ్ మండలం లోని ఎన్కెపల్లి, హస్నాబాద్,కర్చల్, మామిడిపల్లి, రాయిపల్లి గ్రామాల్లో సోమవారం ఇందిరమ్మ ఇళ్ల కు భూమి పూజ చేసి లబ్దిదారుకు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి.అంజయ్య చేతుల మీదిగా మంజూరు పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాయికోడ్ మండల ఇందిరమ్మ హౌసింగ్ ఏ.ఈ సింధూజా, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇళ్లకు భూమిపూజ

**కొండాపూర్, జూన్ 23 (సిరి న్యూస్) :** కొండాపూర్ మండలం మల్కాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సదాకుల కుమార్ మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ గౌడ్ గ్రామాధ్యక్షుడు నీరడి ఆంజనేయులు కాంగ్రెస్ సీనియర్ లీడర్ మామిడిపల్లి అనిల్,మైనార్టీ సీనియర్ లీడర్ ఫహీం అజ్గర్, మోసిన్,దేవయ్య,రాజు మంతూరి రవి తదితరులు పాల్గొన్నారు.

# 39వ అంతర్జాతీయ ఒలంపిక్ రన్

**సంగారెడ్డి మున్సిపాలిటీ (సిరి న్యూస్) :** సంగారెడ్డి పట్టణంలో ఒలింపిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 39 వ అంతర్జాతీయ ఒలింపిక్ దినోత్సవం సందర్భంగా సంగారెడ్డి పట్టణంలో ఒలింపిక్ రన్ నిర్వహించడం జరిగింది, ముఖ్య అతిథులుగా డి సి సి బి జిల్లా వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం ,పట్టణ ఇన్స్పెక్టర్ రమేష్ ,జిల్లా క్రీడల అధికారి ఖాసిం బేగ్ పాల్గొన్నారు అని సంస్థ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు హరికిషన్, హన్మంత్ గౌడ్ బుచ్చిరెడ్డి,సంయుక్త కార్యదర్శులు వెంకటేశం, శేషవంత్,దశరథ్ మరియు కోశాధికారి జావేద్ అలీ తెలిపారు.




# 25న ఆందోల్‌లో ఎస్సీ,ఎస్టీ కమిషనర్ పర్యటన



**అందోల్ జూన్ 23 (సిరి న్యూస్):** అందోల్ నియోజకవర్గం అందోల్ లో 25వ తేదీన అందోల్ గ్రామంలో ఉన్నటువంటి కస్తూర్బా గాంధీ రెసిడెన్షియల్ , గురుకుల పాఠశాల, నర్సింగ్ కాలేజ్ లను మరియు పుల్కల్ మండలం లో ఉన్న జేఎన్టీయూ కాలేజ్ రెసిడెన్షియల్ లను తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషనర్ భక్కి వెంకటయ్య సందర్శించనున్నారు.

# పేలిన సిలిండర్.. తప్పిన పెను ప్రమాదం

**నారాయణఖేడ్ జూన్ 23 (సిరి న్యూస్) :** నారాయణఖేడ్ నియోజకవర్గ పరిధిలోని పెద్ద శంకరంపేట మండల్ జమ్మికుంట గ్రామంలో సోమవారం నిరుడి మోహన్, ఇంట్లో ప్రమాదవశాత్తు గ్యాస్ సిలిండర్ పైప్ లీక్ కావడంతో భారీ శబ్దంతో పేలిపోయింది. దీంతో ఉలిక్కిపడిన ఇంటి వారు మరియు ఇంటి చుట్టూ నివసిస్తున్న గ్రామస్తులు హఠా ఉట్టిన అక్కడికి చేరుకొని చూసే లోపు మంటలు భారీగా చెలరేగి ఇంటి వాసాలకు దూలాలకు అంటుకోవడంతో ఇల్లు మొత్తం ఖాళీ బూడిద అయ్యింది. గ్రామస్తులు ఇంటి పైన నీళ్లు చల్లి మంటలను అదుపులోకి తెచ్చారు. దీంతో ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగకపోవడంతో గ్రామస్తులందరూ ఊపిరి పీల్చుకున్నారు.

# విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లో రాణించాలి



- శ్రీ అనంతరెడ్డి మెమోరియల్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ అధినేత మాధవరెడ్డి

**సిద్దిపేట జిల్లా, జూన్ 23 (సిరి న్యూస్) :** విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని,గ్రామీణ ప్రాంత విద్యార్థులకు మెరుగైన విద్యా బోధన అందించాలనే ఉద్దేశంతో,తన వంతు సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని శ్రీ అనంతరెడ్డి మెమోరియల్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ అధినేత మాధవరెడ్డి అన్నారు. సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండలం అల్వాల గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను గత రెండు సంవత్సరాల క్రితం దత్తత తీసుకోవడం జరిగిందన్నారు. దత్తత తీసుకున్న రెండు సంవత్సరాల కాలంలో పాఠశాలకు కావలసిన మౌలిక వసతులతో పాటు విద్యార్థులకు యూనిఫామ్స్, నోట్ బుక్స్ అందించడం జరుగుతుందన్నారు. విద్యార్థులకు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని ఉద్దేశంతో పాఠశాల ఆవరణలో క్రీడా సామాగ్రిని ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు. పాఠశాలకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తున్న మాధవరెడ్డికి మాజీ వైస్ ఎంపీపీ పోలీసు రాజులు, మాజీ సర్పంచ్ కిష్టయ్య, ఉప సర్పంచ్ దిలీప్ రెడ్డి తో పాటు గ్రామస్తులు అభినందనలు తెలియజేసి,సన్మానించారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రైజ్ మనీ తో పాటు మేము మేమంటోలను అందించారు.

# పేద వైశ్యులకు ఇందిరమ్మ ఇళ్లివ్వాలి

- మంత్రి వివేక్‌ను కలిసిన ఆర్యవైశ్య మహా సభ నాయకులు



**సిద్దిపేట జిల్లా, జూన్ 23 (సిరి న్యూస్) :** వైశ్యులలో కూడా పేదలు ఉన్నారని వారికి ఇందిరమ్మ ఇళ్ళు ఇవ్వాలని ఆర్యవైశ్య మహాసభ నేతలు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి, ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జీ మంత్రి గడ్డం వివేక్ వెంకట స్వామిని కోరారు. ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శి గంప శ్రీనివాస్ గారు,కార్యవర్గ సభ్యులు అయిత రత్నాకర్,జిల్లా ఆర్యవైశ్య మహాసభ మాజీ అధ్యక్షులు కాసం నవీన్ కుమార్,జిల్లా ఆర్యవైశ్య మహాసభ మాజీ ప్రధాన కార్యదర్శి తడక లింగ మూర్తిలు మంత్రిని హైదరాబాదులో కలిశారు. ఈ సందర్భంగా మహాసభ నాయకులు మంత్రి వివేక్ తో మాట్లాడుతూ సిద్దిపేట జిల్లాలో గల పేద వైశ్యులకు ఇందిరమ్మ ఇండ్ల కేటాయించాలని,ప్రభుత్వం ద్వారా ఇచ్చే అన్ని స్కీమ్లలో వైశ్యులకు అవకాశం కల్పించాలని,అదేవిధంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ లో పని చేస్తున్న వైశ్య నాయకులకు వారి స్థాయిని బట్టి పార్టీ తరపున పోటీ చేయుటకు అవకాశం కల్పించాలని కోరారు.

# ఉత్సాహంగా ఒలంపిక్ డే రన్

**చేగుంట, జూన్ 23 (సిరి న్యూస్) :** చేగుంట పట్టణ కేంద్రంలో ఒలంపిక్ డే రాన్ కార్యక్రమానికి ఘనంగా నిర్వహించారు.. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చేగుంట ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి, హాజరై ఒలంపిక్ రన్ ను ప్రారంభించారు, ఈసందర్భంగా మాట్లాడుతూ... ఒలంపిక్ క్రీడలు, పూర్తి చరిత్ర తెలుసుకోవాలంటే,పురాతన గ్రీస్,నుండి ఆధునిక కాలం వరకు, వీటిని పరిశీలించవచ్చు,పురాతన ఒలంపిక్ క్రీడలో, క్రీస్తుపూర్వం, ఎనిమిదో శతాబ్దం నుండి క్రీస్తుశకం నాలుగవ శతాబ్దం వరకు ఒలంపియాలో జ్యూస్ దేవతను గౌరవించడానికి జరిగాయి. ఆధునిక ఒలంపిక్ క్రీడలు 1896లో గ్రీస్ దేశంలోని ఏథెన్స్ లో ప్రారంభమయ్యాయి. ఇట్టి క్రీడలు బారన్ పియరి ఢీకొబెర్టన్ చొరవతో జరిగాయి. పురాతన ఒలంపిక్ క్రీడలు గ్రీకు దేవత జ్యూస్ ను గౌరవించడానికి ఒలంపియాలో, ప్రతి నాలుగు సంవత్సరాలకు ఒకసారి, జరిగే మతపరమైన పండుగలో భాగంగా జరిగేవి. మొదటి రికార్డు చేయబడిన క్రీడలు క్రీస్తుపూర్వం 1876 లో జరిగాయి అయితే ఈ క్రీడలు కనీసం 500 సంవత్సరాల క్రితం ప్రారంభమయ్యాయని నమ్ముతారు. పురాతన ఒలంపిక్ క్రీడల్లో పరుగు పందెం, మల్ల యుద్ధం, గుర్రపు స్వారి, కత్తి యుద్ధం క్రీడల్లో మొదట పోటీలు ఉండేవి. క్రీస్తు శకం 393లో రోమన్ చక్రవర్తి తియోడోస్ డోసియస్ వాటిని నిషేధించే వరకు క్రీడలు కొనసాగాయి. పురాతన ఒలంపిక్ క్రీడల నుండి ప్రేరణ పొందిన బారన్ పియరి ఢీకొబెర్టన్ 1894లో అంతర్జాతీయ ఒలంపిక్ కమిటీ ఐఓసిని స్థాపించారు. 1896లో గ్రీస్ దేశం లోని ఏథెన్స్ లో మొదటి ఆధునిక ఒలంపిక్ క్రీడలు జరిగాయి. అప్పటి నుండి ప్రతి నాలుగు సంవత్సరాలకు ఒకసారి వేసవి ఒలంపిక్ క్రీడలు జరుగుతున్నాయి. 1924 నుండి శీతాకాలపు ఒలింపిక్ క్రీడలు కూడా ప్రారంభమయ్యాయి. ఈ క్రీడలు ప్రతి నాలుగు సంవత్సరాలకు ఒకసారి వేసవి ఒలంపిక్ క్రీడలకు ప్రత్యామ్నాయంగా జరుగుతాయి. ఒలంపిక్ ఉద్యమం యొక్క లక్ష్యం యువతను క్రీడల ద్వారా ఒలంపిక్ సిద్ధాంతానికి అనుగుణంగా శాంతియుత మరియు మెరుగైన ప్రపంచాన్ని నిర్మించడానికి దోహద పడడం ప్రపంచంలోని వివిధ దేశాల నుండి అథ్లెట్లు ఒలంపిక్ క్రీడలలో పాల్గొంటారు. మరియు వారి దేశం కోసం పోటీ పడతారు ఒలంపిక్ క్రీడలు, క్రీడలు స్నేహం మరియు సౌభ్రాతృత్వం కోసం ఉద్దేశించినవని అన్నారు. ఈ కార్యక్రమంలో చేగుంట ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి, చేగుంట మండలం ఏం,ఈ,ఓ నీరజ ఉమ్మడి మెదక్ జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ కరణం గణేష్ రవికుమార్, ఐత పరంజ్యోతి,ఫిజికల్ డైరెక్టర్లు శారద, శంకర్, ప్రవీణ్, కరణం మల్లీశ్వరి, పీఈటీలు స్వామి, బాలరాజ్ యువతీ, యువకులు క్రీడాకారులు క్రీడాకారిణులు ప్రభుత్వ,ప్రైవేటు కళాశాలలు పాఠశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు దాదాపు 500 మంది వరకు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్లపై రాజకీయం చేయొద్దు

- డీసీసీ ప్రధాన కార్యదర్శి ఎండీ షాబుద్దీన్

**సిద్దిపేట జిల్లా, జూన్ 23 (సిరి న్యూస్) :** ఇందిరమ్మ ఇళ్ల విషయంలో రాజకీయం వద్దని,రాష్ట్ర ప్రభుత్వంపై ప్రతిపక్షాలు బురద జల్లే కార్యక్రమాన్ని మానుకోవాలని డిసిసి అధికార ప్రతినిధి ఎండి షాబుద్దీన్ హితవు పలికారు. సోమవారం తన వార్డు కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ప్రతిపక్షాలు కావాలనే రాష్ట్ర ప్రభుత్వంపై బురదజల్లే ప్రక్రియ చేస్తుందని, అర్హులైన అందరికీ కచ్చితంగా ఇందిరమ్మ ఇల్లు వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను విడతల వారీగా ప్రభుత్వం అమలు చేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సన్న బియ్యం తెలంగాణ ప్రజలకు వరం అన్నారు. ఈ కార్యక్రమంలో సీతాబాలు, మెరుగురాజు, అనిల్ పలువురు పాల్గొన్నారు.



# మంత్రిని కలిసిన కాంగ్రెస్ నేతలు



**సిద్దిపేట జిల్లా, జూన్ 23 (సిరి న్యూస్) :** సిద్దిపేట నియోజకవర్గ అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు హామీ ఇచ్చినట్లు కాంగ్రెస్ నేతలు తెలిపారు. మైనంపల్లి హనుమంతరావు నేతృత్వంలో సోమవారం హైదరాబాదు సెక్రటేరియట్ లో వారు కలిసి మంత్రిని సన్మానించారు. సాకి ఆనంద్, అలకుంట మహేందర్ ఇతర కాంగ్రెస్ నాయకులు మంత్రిని కలిశారు.

# కేవీఆర్ సేవలు మరువలేనివి

**సిద్దిపేట జిల్లా, జూన్ 23 (సిరి న్యూస్):** గత రెండు సంవత్సరాలుగా సిద్దిపేట నియోజకవర్గంలో కేవీఆర్ ఫౌండేషన్ ద్వారా కల్వకుంట్ల వంశీధర్ రావు చేస్తున్న సేవలు మరువలేనివని ఫౌండేషన్ నిర్వాహకులు సురేందర్ గౌడ్ అన్నారు. అందులో భాగంగా నంగునూరు,చిన్నకోడూరు మండలాల్లో ఉచిత కారు డ్రైవింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. యువత ఈ ఉచిత కార్ డ్రైవింగ్ ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



# బిల్లులు రాక.. నిలిచిన సమీకృత భవనం



- అద్దె భవనాలలో కార్యాలయాలు
- ఇబ్బందులు పడుతున్న అధికారులు

**మనోహరాబాద్, జూన్ 23 (సిరి న్యూస్):** సకాలంలో ప్రభుత్వ భవన నిర్మాణానికి ప్రభుత్వం బిల్లులు మంజూరు చేయకపోవడంతో సంబంధిత కాంట్రాక్టర్ భవనాన్ని సగం వరకే నిర్మించి వదిలేశారు. ఏడాదిన్నర గడుస్తున్నా ప్రభుత్వం బిల్లులు మంజూరు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తుందని మండల ప్రజలు తెలిపారు. దీంతో అద్దె భవనంలో నిర్వహిస్తున్న ప్రభుత్వ కార్యాలయాలలో అధికారులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. 2017లో తూప్రాన్ మండలంలో ఉన్న మనోహరాబాద్ ను ప్రభుత్వం 17 గ్రామపంచాయతీలను కలుపుకొని నూతన మండలం గా ఏర్పాటు చేశారు. దీంతో రెవెన్యూ, వ్యవసాయ శాఖ కార్యాలయాలను శిథిలావస్థలో ఉన్న పాత పాఠశాల భవనంలో ఏర్పాటు చేశారు. మండల పరిషత్ కార్యాలయాన్ని అద్దె భవనాలలో ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ఈ భవనాలు శిథిలావస్థలో ఉండి ఇబ్బందుల నడుమ కొనసాగిస్తున్నాయి. మండల ప్రజా ప్రతినిధులు, నాయకుల విజ్ఞప్తి మేరకు ఈ మండలం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న సీఎం కేసీఆర్ కృషి ఫలితంగా సమీకృత మండల కార్యాలయ సముదాయ భవనం నిర్మాణానికి రూ 5 కోట్లు మంజూరు చేశారు. అప్పటి మంత్రి తన్నీరు హరీష్ రావు 2022 మార్చి నెలలో సమీకృత భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. సంబంధిత కాంట్రాక్టర్ పనులను ప్రారంభించారు. ఈ సమీకృత భవన సముదాయం దాదాపు సగం వరకు నిర్మాణం పూర్తయింది. సంబంధిత కాంట్రాక్టర్కు ప్రభుత్వం బిల్లులు మంజూరు చేయకపోవడంతో అర్ధాంతరంగా నిలిపివేశారు. దీంతో ఎక్కడ ఉన్న గొంగళి అక్కడే అన్న చందంగా మారింది. ప్రస్తుతం వర్షాకాలం కావడంతో వర్షాలు కురిస్తే శిథిలావస్థలో ఉన్న భవనాలలో కొనసాగుతున్న ప్రభుత్వ కార్యాలయాలలోకి నీరు చేరే అవకాశం ఉంది. దీంతో అధికారులతో పాటు కార్యాలయాలకు వచ్చే ప్రజలకు సైతం ఇబ్బందులు పడే అవకాశాలు ఉందని పలువురు అంటున్నారు. తక్షణమే స్థానిక నాయకులు బిల్లులు మంజూరు చేయించాలని, సమీకృత భవనాన్ని పూర్తిచేసి అధికారుల, ప్రజల ఇబ్బందులు తొలగించాలని కోరుతున్నారు.బిల్లులు రాకపోవడంతోనే కాంట్రాక్టర్ పనులను నిలిపివేశారు...ఏఈపీఆర్ మధు సంబంధిత కాంట్రాక్టర్కు బిల్లులు మంజూరు కాకపోవడంతో పనులను నిలిపివేశారని ఏ పీ ఆర్ మధు తెలిపారు. ప్రస్తుతం రూ. 2.50 కోట్ల వరకు పనులు పూర్తయ్యాయి. ఇందులో రూ. 1.50 కోట్లు బిల్లుల మంజూరు కోసం సంవత్సరం నర క్రితం ప్రతిపాదనలు పంపించాం. నేటికీ బిల్లులు రాకపోవడంతో పనులు నిలిచిపోయాయి. బిల్లులు మంజూరు కాగానే పనులను ప్రారంభిస్తాం అని ఆయన తెలిపారు.

# యువత మత్తు పదార్థాలకు బానిస కావద్దు

- భవిష్యత్‌ను పాడుచేసుకోవద్దు
- యువత చెడు మార్గంలో ప్రయాణించొద్దు
- తల్లిదండ్రులే కీలకపాత్ర పోషించాలి
- మాదక ద్రవ్యాల రహిత సమాజంగా నిర్మూలించడంలో భాగస్వాములు కావాలి
- వెల్దుర్తి ఎస్సై టి రాజు



**వెల్దుర్తి జూన్ 23 (సిరి న్యూస్) :** యువత,విద్యార్థులు, చెడు వ్యసనాలకు బానిస కాకుండా తల్లిదండ్రులు కూడా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఉన్నత లక్ష్యసాధనకై కృషిచేయాలని, వెల్దుర్తి ఎస్ఐటి రాజు అన్నారు. అంతర్జాతీయ యాంటి డ్రగ్ అవగాహన వారోత్సవాల్లో భాగంగా సోమవారం వెల్దుర్తి మండల కేంద్రంలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ.. మాదక ద్రవ్యాలు వినియోగం వలన కలిగే ఆరోగ్య ప్రభావాలు,ఆర్థిక,సామాజిక దుష్పరిణామాల పై అవగాహన కల్పిస్తూ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని లక్ష సాధన దిశగా అడుగులు వేయాలని అన్నారు. మత్తు పదార్థాలైన గంజాయి, డ్రగ్స్ వంటివి తీసుకుంటే ఆరోగ్యంపై పడే హానికర ప్రభావాలతో పాటు ఆర్థిక నష్టాలు,సమాజంలో గుర్తింపు గౌరవం ఉండదని సూచించారు.ఈ డ్రగ్స్ నిర్మూలన కోసం జరుగుతున్న పోరాటంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యమై డ్రగ్స్ మహమ్మరిని నిర్మూలించి భావితరాలకు మంచి భవిష్యత్ అందించాలని అన్నారు.యవత,విద్యార్థులు మత్తు పదార్థాలకు, గంజాయికి దూరంగా ఉంటూ భవిష్యత్తులో ఉన్నత స్థానాల్లో ఉండాలనీ పిలుపునిచ్చారు. మండలంలో ఎక్కడైనా గంజాయి, ఇతర మత్తు పదార్థాలు విక్రయిస్తున్నట్లయితే సమాచారం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి ఎస్సై రాజు, కానిస్టేబుల్ మాణిక్యం, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పేకాట రాయుళ్ల అరెస్ట్



**చేగుంట, జూన్ 23 (సిరి న్యూస్) :** చేగుంట మండల పరిధిలోని చిట్టోజు పల్లి పరిసర అడవి ప్రాంతాల్లో పేకాట ఆడుతున్న ఏడుగురిని పట్టుకున్నట్లు ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి తెలిపారు. వారి వద్ద నుండి రూ. 44,210, 7 సెల్ ఫోన్లు, స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. పేకాట ఆడుతున్నారని సమాచా రం మేరకు తమ సిబ్బందితో వెళ్లి దాడి చేయగా 7మంది పేకాట ఆడుతూ పట్టుబడినట్లు తెలిపారు.

# సంఘాలతోనే మహిళల ఆర్థిక అభివృద్ధి



**సిద్దిపేట జిల్లా, జూన్ 23 (సిరి న్యూస్) :** సంఘాలతోనే మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధిస్తారని ఏపీఎం డాకయ్య అన్నారు. సోమవారం సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండలంలో పలు గ్రామాల మహిళా సంఘాలలో నూతనంగా ఎన్నుకోబడిన పదాధికారులైన అధ్యక్షురాలు, కార్యదర్శి, కోశాధికారికి వారి విధులు,బాధ్యతలపై సీఆర్పిలైన సరస్వతి, రేణుక లు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో గ్రామ సంఘాన్ని ఏ విధంగా నిర్వహించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీసీలు దేవదాస్, బాలరాజ్, వైకుంఠం, ప్రభాకర్, శ్రీనివాస్, మణెమ్మ, అకౌంటెంట్ శారద, ఎమ్మెస్ సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా జడ్జిని కలిసిన కలెక్టర్



**సిద్దిపేట టౌన్, జూన్ 23 (సిరి న్యూస్) :** జిల్లా కలెక్టర్ హైమావతి జిల్లా కోర్టులోని జిల్లా జడ్జి రమాదేవి ని మర్యాదపూర్వకంగా కలిశారు. హైమావతి జిల్లా కలెక్టర్ గా నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన తరుణంలో సోమవారం జిల్లా జెడ్జి ఛాంబర్ లో జెడ్జి రమాదేవి ని మర్యాదపూర్వకంగా కలిసి, మొక్కను అందించారు. ఈ సందర్భంగా ఇరువురు జిల్లాకు సంభందించిన పలు విషయాలపై కాసేపు చర్చించారు.

# నేటి నుండి రైతు భరోసా సంబురాలు

- ఆంజనేయులు గౌడ్



**నర్సాపూర్, జూన్ 23 (సిరి న్యూస్) :** తెలంగాణ రాష్ట్రంలో రైతు భరోసా సంబరాలు నిర్వహించాలని టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. ఎమ్మెల్సీ పిలుపు మేరకు మెదక్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ మాట్లాడు తూ... రాష్ట్ర వ్యాప్తంగా 9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలు రైతు భరోసా నిధులు విడుదల చేశారు ఇప్పటి వరకు 1 కోటి 49 లక్షల 39 వేల 111 ఎకరాలకు రైతు భరోసా అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధన్యవాదాలు తెలుపుతూ మంగళవారం నుండి మెదక్ జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలలో పెద్దఎత్తున రైతు భరోసా సంబరాలు చేపట్టాలి.గతంలో ఎకరాకు పది వేల రూపాయలు ఇవ్వగా ఇప్పుడు మన ప్రభుత్వం ఎకరాకు 12 వేల చొప్పున అన్ని వ్యవసాయ భూములకు అందించామని ఈ నిధుల విడుదల నేటితో 100 శాతం వ్యవసాయ భూములకు రైతు భరోసా నిధుల విడుదల పూర్తి అవుతుంది అని అన్నారు..

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఎంపీ రఘునందన్ రావు



చేగుంట, జూన్ 23 (సిరి న్యూస్) :చేగుంట నుండి మెదక్ కు వెళ్లాలంటే చేగుంట పట్టణ కేంద్రంలో ఉన్న రైల్వే గేట్ దగ్గర గంటలకు కొద్ది ఆగవాల్సిందే,దీనితో పట్టణ ప్రజలు ఎంతో ఇబ్బంది పడేవారు, 2023,ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి ఇప్పటి ఎంపీ రఘునందన్ రావు, ఎన్నికల్లో నేను గెలిచినా తరువాత మీకు రైల్వే బ్రిడ్జి నిర్మిస్తానని అప్పట్లో వాగ్దానం చేశారు, నేడు ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ 45 కోట్లతో రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణనికి కేంద్ర ప్రభుత్వం 45 కోట్లు రూపాయలు మంజూరు చేసిందని, టెండర్ ప్రక్రియ పూర్తయిందని త్వరలో పనులు ప్రారంభించి 18 నెలలో ప్రజలకు అందుబాటులోకి తెస్తామని చెప్పారు, అనంతరం వడియారం గ్రామంలో దుబ్బాక బిజెపి కో కన్వీనర్ గోవింద్ వాళ్ళ నాన్న ఇటీవల మరణించిన విషయం తెలుసుకొని వారి కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది.ఈ కార్యక్రమం మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు ఎల్లారెడ్డి, మాజీ అధ్యక్షులు భూపాల్, ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కర్ణం గణేష్ రవికుమార్,నర్సింగ్ మండల అధ్యక్షుడు షిర్నా చంద్రశేఖర్ మండల ప్రధాన కార్యదర్శులు కుమ్మరి నర్సింలు,జూకంటి శోభన్ వైస్ ప్రెసిడెంట్ వెంకటేష్,సీనియర్ నాయకులు రఘువీర రావ్, నాగభూషణం, దాసు,సాయి ప్రసాద్,సాయిబాబా సురేష్,రతన్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభం..




శివ్వంపేట, జూన్ 23 (సిరి న్యూస్) : శివ్వంపేట మండలం యం.పి.యు.పి.యస్.నవాబు పేట పాఠశాల లో ఫ్లెమింగ్ లాబోరేటరీస్ నవాబుపేట సహకారంతో కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభించడం జరిగింది. సుమారు 120 మంది విద్యార్థులకు స్కూల్ బ్యాగ్ కిట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి. కె.బుచ్చనాయక్ . ఫ్లెమింగ్ లబోరాటోరీస్ ఎల్ టి డి ప్రతినిధులు రాం కుమార్ .రాజేంద్ర ప్రసాద్ కాంప్లెక్స్ హెచ్ యం.విజయలక్ష్మి .పాఠశాల హెచ్ యం.ఆర్.బాబా .యస్ సి.కాలని హెచ్ యం.సుందరి .అనిల్ కుమార్ రెడ్డి . నర్సాగౌడ్ .రామచంద్ర రెడ్డి . ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# జంబికుంటలో పేలిన సిలిండర్

- తప్పిన ప్రమాదం



పెద్దశంకరంపేట, జూన్ 23 (సిరి న్యూస్) : నిజాం పేట మండలం జంబికుంటలో సోమవార పెను ప్రమాదం తప్పింది.స్థానికుల వివరాల ప్రకారం..గ్రామానికి చెందిన నిరుడి మోహన్ ఇంట్లో ప్రమాదవశాత్తు సిలిండర్ పేలింది. దీంతో మంటలు చెలరేగి ఇంటి వాసాలు, దూలాలు కాలిపోయాయి. గ్రామస్థులు నీళ్లు చల్లి మంటలను అదుపు చేశారు.ఎవరికీ ఎటువంటి ప్రమాదం కాకపోవడంతో ఊపిరిపీల్చుకున్నారు.

# జాడలేని రాజీవ్ యువ వికాస పథకం

- కాంగ్రెస్ ప్రభుత్వం యువతకు మొండిచెయ్యి చూపింది
- హడావుడిగా దరఖాస్తుల స్వీకరణ, ఆ తర్వాత పథకం నిలిపివేత
- ఆందోళనలో అన్నివర్గాల యువత

వెల్దుర్తి జూన్ 23 (సిరి న్యూస్) :కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకం పేరుతో అన్నివర్గాల యువత ఆశలను నిరుగార్చింది. యువతకు ఉపాధి కల్పన కోసం సబ్సిడీపై రుణాలు ఇప్పిస్తామని చెప్పి పెద్దఎత్తున దరఖాస్తులు స్వీకరించింది. తీరా పథకాన్ని అటకెక్కించింది. దరఖాస్తులను పరిశీలించి అర్హులను గుర్తించి మంజూరు పత్రాలు ఇచ్చే సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం తనదైన శైలిలో యువ వికాసం పథకాన్ని నిలిపివేసింది. అర్హులకు జూన్ 2 నుండి 9 వరకు మంజూరు పత్రాలు ఇస్తామని రాష్ట్ర ప్రభుత్వం గత నెలలో ప్రకటించింది. మంజూరు పత్రాలు ఇచ్చే వారికి వివిధ రంగాల్లో శిక్షణలు ఇచ్చి ప్రోత్సహిస్తామని చెప్పింది. వెల్దుర్తి మండలం లో సుమారు 1602 మంది యువకులు దరఖాస్తులు పెట్టుకున్నారని హడావిడిగా వారం రోజులపాటు మీసేవలో సెంటర్ వద్దకే తిరిగారు అని ఇంత లోపలనే ప్రభుత్వం ఈ పథకాన్ని పక్కన పెట్టగానే చాలామంది యువకులు అయోమయంలో ఉన్నారని మండలంలోని యువకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సబ్సిడీ రుణాల ప్రక్రియను ప్రభుత్వం నాలుగు గ్రేడ్లుగా ప్రకటించింది.రూ.50 వేల యూనిట్ కు పూర్తి సబ్సిడిగా నిర్ణయించింది.రూ. 50001నుండి లక్ష రూపాయల యూనిట్కు 90శాతం సబ్సిడీ.100,001 నుండి రూ.2 లక్షల వరకు యూనిట్కు 80 శాతం సబ్సిడీ...200,001 నుండి రూ.400,000 వరకు 70 శాతం సబ్సిడీ ఇచ్చేలా మార్గదర్శకాలను సిద్ధం చేసింది. ఈ ప్రక్రియను ప్రారంభించడానికి కొన్ని గంటల ముందు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం మార్చుకుంది. రాజీవ్ యువ వికాసం పథకాన్ని తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు తదుపరి ఆదేశాలు వచ్చేవరకు ఎలాంటి చర్యలు తీసుకోవద్దని అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. ప్రభుత్వం అందించే సబ్సిడీ రుణాలతో స్వయం ఉపాధి కల్పించ కుందామ నుకున్న యువత ఒక్కసారిగా నైరాశ్యానికి గురైయ్యారు.స్వయం ఉపాధి పై లక్షల మంది పెట్టుకున్న ఆశలు ఆవిరయ్యాయి. అని పలువురు యువకులు వాపోతున్నారు.

# శ్యాంప్రసాద్ ముఖర్జీ సేవలు చిరస్మరణీయం

- బీజేపీ మండల అధ్యక్షుడు శ్రావణ్ కుమార్



పెద్దశంకరంపేట, జూన్ 23 (సిరి న్యూస్) : దేశానికి డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ చేసిన సేవలు చిరస్మరణీయమని పెద్దశంకరంపేట మండల బీజేపీ అధ్యక్షుడు శ్రావణ్ కుమార్ అన్నారు. సోమవారం పెద్దశంకరంపేటలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జాతీయ ఐక్యత. దేశ ఉజ్వల భవిష్యత్తుకు పాటుపడిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమం లో మండల బిజెపి ప్రధాన కార్యదర్శి ఎం కృష్ణ, బిజేవైఎం అధ్యక్షుడు బొగుడాల కృష్ణ, ఎర్ర శ్రీహరి, రాజు, సాయిలు, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి

నర్సాపూర్, జూన్ 23 (సిరి న్యూస్) : నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిని సోమవారం ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి తనిఖీ చేశారు ఆస్పత్రిలో ఉన్న సమస్యలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు అనంతరం రోగులను పరామర్శించి నాణ్యమైన భోజనం అందిస్తున్నారా సమయానికి డాక్టర్స్ వస్తున్నారా చికిత్స ఎన్ని రోజుల నుంచి అవుతుంది మందులు సక్రమంగా ఇస్తున్నారా వంటి సమస్యలను రోగులను అడిగి తెలుసుకున్నారు.. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు ఆస్పత్రి వైద్యులు ఉన్నారు.



# ప్రజావాణికి ఫిర్యాదుల వెల్లువ

- అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి
- జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



సంగారెడ్డి ప్రతినిధి, జూన్ 23 (సిరి న్యూస్) : ప్రజాసమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి ఫిర్యాదులు వెల్లువెత్తాయి. అర్జీలకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి .ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. ఐ సి సి సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 71 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్ లు చంద్రశేఖర్, మాధురి, డి ఆర్ ఓ పద్మజ రాణి, లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఫిర్యాదులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ అర్జీదారులకు సమాచారం తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఎన్ఎన్ఎస్ పీసీ 2025 పోస్టర్ ఆవిష్కరణ



- సంగారెడ్డి కలెక్టర్ చేతుల మీదుగా జులై 1 నుంచి విద్యార్థుల కోసం పర్యావరణ క్విజ్ పోటీకి నమోదు ప్రారంభం

**సంగారెడ్డి ప్రతినిధి, జూన్ 23 (సిరి న్యూస్) :** సంగారెడ్డి జిల్లాలో నేషనల్ స్టూడెంట్స్ పర్యావరణ పోటీ (ఎంఎస్ పిసి) 2025 పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. వాతావరణ మార్పుల పర్యవసానాల నుండి రక్షణకు విద్యార్థులలో పర్యావరణ నైపుణ్యాలు, జీవనశైలిని అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉంది. మొక్కలు నాటటం, నీటి సంరక్షణ, వ్యర్థాల వేరుచేసే అలవాట్లను విద్యార్థులలో అలవరచాల్సిన అవసరం ఉంది, అని ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా నేషనల్ గ్రీన్ కోర్ తయారుచేసిన పోస్టర్ ని విడుదల చేసి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూసంగారెడ్డి జిల్లా లోని అన్ని విద్యా సంస్థలు ఈ పోటీలో పాల్గొన వలసిందిగా పిలుపునిచ్చారు. హరి ద వే ఆఫ్ లైఫ్ అనే థీమ్‌పై దేశవ్యాప్తంగా ఎన్ఎస్పిసి పోటీని పర్యావరణ సంరక్షణ గతివిధి (పి ఎస్ జి) నిర్వహిస్తోంది. ఈ పోటీకి జూలై 1 నుండి ఆగస్టు 21 వరకు రిజిస్ట్రేషన్ అందుబాటులో ఉంటుంది. ఈ పోటీకి కేంద్ర విద్యా, పర్యావరణ మంత్రిత్వ శాఖల సహాయ సహకారం ఉంది. ఫలితాలు ఆగస్టు 30న ప్రకటించబడతాయి. 1వ తరగతి నుండి పరిశోధన విద్యార్థుల వరకు ఐదు విభాగాలలో పోటీ నిర్వహించబడుతుంది. ఈకో మిత్రమ ఆప్ ద్వారా రిజిస్ట్రేషన్ చేయాలి. హిందీ, ఇంగ్లీష్, మరిన్ని భాషలలో క్విజ్ లభ్యం. రిజిస్ట్రేషన్ ఫీజు లేదు..మొక్క నాటుతున్న, నీరు సేవ్ చేస్తున్న లేదా వ్యర్థాలను వేరు చేస్తున్న సెల్ఫీ అప్లోడ్ చేయాల్సి ఉంటుంది. గత సంవత్సరాలలో లక్షలాది మంది విద్యార్థులు పాల్గొన్న ఎన్ఎస్పిసి పోటీలో ఈ ఏడాది మరింత విస్తృతమైన విద్యార్థుల బాగస్వామ్యం ఆశిస్తున్నారు. అన్ని విద్యా సంస్థల ప్రధానులూ, ఉపాధ్యాయులూ విద్యార్థులను ప్రోత్సహించాలి. ఈ పోటీలో ఈసారి మరింత విశాలమైన భాగస్వామ్యాన్ని ఆశిస్తున్నారు. పోటీ ఐదు విభాగాల్లో నిర్వహించబడుతుంది: 1వ తరగతి నుండి 5వ తరగతి, 6వ తరగతి నుండి 8వ తరగతి, 9వ తరగతి నుండి 12వ తరగతి, డిగ్రీ, పీజీ, పరిశోధన విద్యార్థులు ఇంతే కాక ఇతరులు, సామాన్య పౌరులు కూడా పాల్గొనవచ్చు. పోటీలో పాల్గొన్న ప్రతీ విద్యార్థికి ఈ-సర్టిఫికెట్ లభిస్తుంది. విద్యా సంస్థలకూ ప్రత్యేక గుర్తింపు ఇవ్వబడుతుంది. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్, జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి గోవింద్రాం, ఎన్జీసీ జిల్లా సమన్వయ కర్త మాధవ రెడ్డి, జిల్లా సైన్స్ అధికారి సిద్దా రెడ్డి వివిధ మండలాల విద్యాధికారులు సమగ్ర శిక్ష జిల్లా కోఆర్డినేటర్ లు పాల్గొన్నారు.

# ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలి

- జిల్లా కలెక్టర్‌కి ఫిర్యాదు చేసిన శ్రీధర్, ఎండీ. వాజీద్, జాయ్ వర్గీస్

**సంగారెడ్డి మున్సిపాలిటీ (సిరి న్యూస్) :** సంగారెడ్డి పట్టణం లో ని సర్వే నెంబర్ లోని 210 లో ఉన్న లే అవుట్ మాస్టర్ ప్లాన్ రోడ్డు, సర్వే నెంబర్ 374 లోని ప్రభుత్వ స్థలం పై తప్పుడు పత్రాలతో ఇండ్లు లేకున్నా ఉన్నట్లు ఇంటి నెంబర్లు పొంది 59 జి ఓ కింద అక్రమంగా క్రమ బద్ధికరణ చేసుకొని దాదాపు 900 వందల గజాల్లో రోడ్డు, ప్రభుత్వ స్థలాన్ని నిర్మాణం చేస్తున్నారని. గతం లో మున్సిపల్ రెవిన్యూ అధికారులకు ఫిర్యాదు చేసిన అక్రమ నిర్మాణాల పై చర్యలు తీసుకోవడం లేదని వెంటనే లే అవుట్ లోని రోడ్డు మరియు ప్రభుత్వ స్థలము సర్వే చేసి తప్పుడు పత్రాలతో పొందిన ఇంటి నెంబర్లు, క్రమ బద్ధికరణ పత్రాలు రద్దు చేసి తప్పుడు పత్రాలకు ఇంటి నెంబర్ లు క్రమబద్ధికరణ చేసుకున్న వారి పై అధికారుల పై,చట్ట ప్రకారం చర్య లు తీసుకోవాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కార్యాలయం లోని ప్రజావాణి లో జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేసిన సంగారెడ్డి పట్టణానికి చెందిన శ్రీధర్ చెందిన ఎండీ. వాజీద్, జాయ్ వర్గీస్ తదితరులు

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ



**సంగారెడ్డి ప్రతినిధి, జూన్ 23 (సిరి న్యూస్) :** చౌటకూర్ మండలంలోని బొమ్మరెడ్డి గూడెం గ్రామంలోని సోమవారం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశాల మేరకు బొమ్మరెడ్డి గూడ పంచాయతీ పరిధి లోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి గ్రామపంచాయతీ కార్యదర్శి నరేష్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రఘునాయక్ గ్రామపెద్దలు భూమిపూజ చేశారు. ఇండ్లు నిర్మించుకుంటున్న లబ్దిదారులకు కొలతలు చేసి పట్టాలు అందజేశారు.ఈ సందర్భంగా రఘునాయక్ మాట్లాడుతూ ఇండ్లు నిర్మించుకునే వారికి ప్రభుత్వం విడతల వారీగా రూ.5 లక్షలు లబ్దిదారుల అకౌంట్లలో జమచేస్తుందని అన్నారు. ఇండ్లు మంజూరు అయిన లబ్దిదారులు ఇండ్ల నిర్మాణం పనులను ప్రారంభించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని నిరుద్యోగ జేఏసీ చైర్మన్ తీర్చగల రాజ్ కుమార్, యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు దుర్వాస్ నాయక్, మ హేష్ రాథోడ్, బైరు మొగులయ్య , నేనావత్ జైల్ సింగ్, సర్వన్ నాయక్, శివాజీ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల నిర్మూలనలో భాగస్వాములు కావాలి




**పటాన్ చెరువు, జూన్ 23 (సిరి న్యూస్) :** ప్రజల్లో పర్యావరణ స్పృహను పెంపొందించడం తో పాటు మాదక ద్రవ్యాల దుర్వినియోగ ప్రమాదాల గురించి అవగాహనను పెంచడంలో భాగంగా పటాన్ చెరు పోలీసు విభాగం సోమవారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ప్రాంగణంలో మొక్కలు నాటారు. డీఎస్పీ ఎస్. ప్రభాకర్, పటాన్ చెరు సర్కిల్ ఇన్స్పెక్టర్ వినాయకరెడ్డి, డి ఐ రాజు నేతృత్వంలో, దాదాపు 30 మంది పోలీసు సిబ్బంది గీతం ప్రాంగణంలో మొక్కలు నాటారు. పరిశుభ్రమైన, ఆరోగ్య కరమైన, మాదక ద్రవ్య రహిత సమాజాన్ని సూచిస్తూ రాష్ట్ర హరితీకరణకు దోహదపడటం లక్ష్యంగా ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా డీఎస్పీ ప్రభాకర్ మాట్లాడుతూ, మాదక ద్రవ్య దుర్వినియోగం యొక్క తీవ్రమైన పరిణామాలను ప్రస్తావిస్తూ, మాదకద్రవ్య, సైకోట్రోపిక్ పదార్థాల హానికరమైన ప్రభావాలను వివరించారు. విద్యార్థులు, యువత అప్రమత్తంగా, బాధ్యతాయుతంగా ఉండాలని, సూచించారు. మాదక ద్రవ్య రహిత దేశాన్ని నిర్మించడానికి కట్టుబడి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గీతం నాయకత్వం కూడా చురుకుగా పాల్గొంది. గీతం, హైదరాబాదు రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, ఆతిథ్య-క్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్, ఎస్టేట్ అధికారి డీవీఏ మోహన్, అడ్మిన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న ఫార్మర్ రిజిస్ట్రీ డిజిటల్ కార్డు ప్రక్రియ

**రాయికోడ్, జూన్ 23 (సిరి న్యూస్) :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియ లో భాగంగా రైతు యొక్క పూర్తి వివరాలతో ఆధార్ తరహా డిజిటల్ కార్డు రిజిస్ట్రేషన్ చేయబడుతుందని దీని ద్వారా కేంద్ర ప్రభుత్వ పథకాలు అయిన పీఎం కిసాన్, ఫసల్ భీమా యోజన మరియు సాయిల్ హెల్త్ కార్డుల జారీకి లబ్ది చేకూరుతుందని, ప్రతి ఒక్క రైతు తప్పకుండా ఆధార్ కార్డు, పట్టా పాస్ బుక్, ఫోన్ ను తీసుకువచ్చి సంబంధిత వ్యవసాయ విస్తీర్ణ అధికారులు (ఎఈఓ)లను సంప్రదించి తమ వివరాలను నమోదు చేసుకోగలరని సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల ఏడీఏ సత్యనారాయణ, ఏఓ సారిక సోమవారం ఓ ప్రకటన లో తెలిపారు.

# జిల్లా కలెక్టర్ ప్రావీణ్యను కలిసిన జిల్లా పీఆర్టీయూ బృందం




**ఆందోల్ జూన్ 23 (సిరి న్యూస్) :** సంగారెడ్డి జిల్లా నూతన కలెక్టర్ ప్రావీణ్యను జిల్లా పీఆర్టీయూ అధ్యక్షులు మాణయ్య, ప్రధాన కార్యదర్శి ప్రభులు ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను, డైరీ అందజేసి శుభాకాంక్షలు తెలియజేసారు. పీఆర్టీయూ సంఘ విశిష్టతను గౌరవ జిల్లా కలెక్టర్ కు వివరించడంతో పాటు జిల్లాలో విద్యారంగ పరిరక్షణకు ఉపాధ్యాయులుగా సంఘ పక్షాన శాయశక్తులా కృషి చేస్తామని తెలియజేశారు. రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కె.దేవిసింగ్, కె.సురేందర్, కిఫాయత్ అలీ, జి. హన్మయ్య, జి.రాంరెడ్డి, అరవింద్, యాదగిరి రెడ్డి, బి.శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్, సత్యనారాయణ, సంగారెడ్డి, కంది, కొండాపూర్, మునిపల్లి, చౌటకూర్, నారాయణఖేడ్, మండల శాఖల ప్రధాన బాధ్యులు మోహన్, కె.రాజు, శ్రీనివాస్, జగదీష్ బాబు, శివరాం రాథోడ్, జగన్మోహన్, సిహెచ్.మోహన్ రెడ్డి, దామోదర్, సురేందర్, కొండాపూర్ మండల బాధ్యులు కలెక్టర్ ను కలిసిన వారిలో ఉన్నారు.

# నిరుపేదల కోసమే ఇందిరమ్మ ఇండ్ల పథకం



- ఆత్మకమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి

**గుమ్మడిదల, 23 (సిరి న్యూస్) :** రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలను గుర్తించి వారికి సొంత ఇల్లు ఉండాలని ఉద్దేశంతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపడుతుందని పటాన్ చెరువు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం గుమ్మడిదల మండల పరిధిలోని కొత్తపల్లి, లక్ష్మాపూర్ గ్రామాలలో ఇందిరమ్మ పథకం కింద ఎంపికైన నిరుపేదల ఇండ్లకు భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేదలైన మాకు సొంత ఇల్లు ఉండడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇంటి నిర్మాణం కి నిధులు మంజూరు చేయడం సంతోషంగా ఉందని లబ్ధిదారులు వాపోయారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం మంజూరు అవుతుందని ఆత్మ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి సంతోషి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు విజయ్ కుమార్, ఆగం రాజు, నీరుడి నర్సింలు, స్వప్న, ఊర్మిళ, ప్రభు తదితరులు పాల్గొన్నారు.

# పోచమ్మ తల్లి దేవాలయం 5వ వార్షికోత్సవం

- పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు మాదిరి ప్రిథ్వీరాజ్ ముదిరాజ్



**పటాన్ చెరువు జూన్ 23 (సిరి న్యూస్) :** పటాన్‌చెరు పట్టణంలోని ముదిరాజ్ బస్తిలో గళ శ్రీశ్రీశ్రీ పోచమ్మ తల్లి దేవాలయం 5వ వార్షికోత్సవ వేడుకలు సోమవారం ఉదయం ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజలు,అన్నదానం వంటి కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో జరిగాయి. ఈ మహోత్సవంలో బీఆర్ఎస్ నాయకుడు మాదిరి ప్రిథ్వీరాజ్ ముదిరాజ్ పాల్గొని అమ్మ వారిని దర్శించుకున్నారు. అనంతరం ప్రిథ్వీరాజ్ మాట్లాడుతూ, శక్తి స్వరూపిణి అమ్మవారి ఆశీస్సులతో పటాన్‌చెరు నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి, సమాజాభివృద్ధి, యువత అభ్యున్నతికి అమ్మవారి దీవెనలు ఎల్లప్పుడూ ఉండాలి అని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘానికి చెందిన పెద్దలు, సభ్యులు, స్థానిక ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులతో సీఎం రేవంత్ రెడ్డి ముఖాముఖీ కార్యక్రమం

- జిల్లా వ్యవసాయ శాఖ డాక్టర్ శివప్రసాద్



**సంగారెడ్డి ప్రతినిధి, జూన్ 23 (సిరి న్యూస్) :** వానాకాలం 2025 కి సంబంధించి పంట సాగు కై పెట్టుబడి సాయాన్ని రైతు భరోసా పథకం ద్వారా నిధులను విజయవంతంగా రైతుల ఖాతాలో జమ చేసిన సందర్భంగా రేపు అనగా (24, జూన్) సాయంత్రం

6 గంటలకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, హైదరాబాద్ నుండి రైతులతో ముఖాముఖి నిర్వహించనున్నట్లు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు, ఈ కార్యక్రమాన్ని జిల్లాలోనీ 56 రైతు వేదికలలో పండుగ వాతావరణంలో నిర్వహించేందుకు ప్రతి రైతు వేదిక వద్ద అందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నట్లు డిఏఓ పేర్కొన్నారు. ప్రత్యేకంగా నోడల్ ఆఫీసర్ గా మండల స్థాయి

అధికారులు నియమించి, రైతు వేదికల వద్దకు ప్రజాప్రతినిధులు రైతులు చేరుకునేలా ఆదేశాలు జారీ చేసినట్లు, జిల్లాలో 3,32,955 మంది రైతులకు రైతు భరోసా రూపాయలు 383.47 కోట్ల రూపాయలు వారి వారి ఖాతాలలో

జమ చేయడం జరిగిందని, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శివప్రసాద్ తెలిపారు. కావున జిల్లాలోని రైతులందరూ సంబంధిత రైతు వేదికలలో , ఈ కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా ఆయన కోరారు.

# పోచమ్మతల్లి ఐదో వార్షికోత్సవ వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే



**పటాన్ చెరువు, జూన్ 23 (సిరి న్యూస్) :** పటాన్ చెరువు పట్టణం పరిధిలోని ముదిరాజ్ బస్తీ లో గల శ్రీ శ్రీ శ్రీ పోచమ్మ తల్లి దేవాలయం 5వ వార్షికోత్సవ వేడుకలు సోమవారం నాడు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పోచమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో.. ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్టు తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమం లో పటాన్చెరు మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, పట్టణ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ఎట్టయ్య, నాయకులు తులసి దాస్, సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, పట్టణ పుర ప్రముఖులు, తదితరులు. పాల్గొన్నారు.

# కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి బలం

**సంగారెడ్డి మున్సిపాలిటీ (సిరి న్యూస్):** కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి బలమని టీజీఐఐసీ చైర్మన్నిర్మల జగ్గారెడ్డి, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి తెలిపారు. కంది మండలం సంగారెడ్డి మండలం ముఖ్య కార్యకర్తల సమావేశం ఈరోజు ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఈ సందర్భంగా టి జి ఐ ఐ సి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి మరియు పరిగి ఎమ్మెల్యే మోహన్ రెడ్డి మాట్లాడుతూ కార్యకర్తల కృషి వల్లే సంగారెడ్డి నియోజకవర్గంలో 30 ఏళ్ల తర్వాత కాంగ్రెస్ జెండా ఎగిరింది అని గుర్తు చేశారు. గత ప్రభుత్వంలో నాయకులు ఎన్ని కేసులు పెట్టి ఇబ్బందులకు గురిచేసిన మొక్కవోని ధైర్యం, ఆత్మవిశ్వాసంతో కాంగ్రెస్ పార్టీని గెలిపించారన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు ఆపదలో ఉంటే ఎప్పుడైనా తాను అండగా ఉంటాను అన్నారు. టి జి ఐ ఐ సి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి, ఉంటే తాను ఎప్పుడైనా అండగా ఉంటానన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం నిధులు ఖర్చు చేస్తుందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం కావాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో కంది మండలం అధ్యక్షులు మోతిలాల్, టీపీసీసీ జనరల్ సెక్రెటరీ ఆంజనేయులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రఘుగౌడ్, మాజీ సర్పంచ్ ప్రకాష్, కోపరేటివ్ డైరెక్టర్ నర్సింగ్ నాయక్, వెంకట్రాంరెడ్డి, బిక్షపతి మాన్సింగ్ పాల్గొన్నారు. పటాన్ చెరువు పట్టణం పరిధి లోని ముదిరాజ్ బస్తీ లో గల శ్రీ శ్రీ శ్రీ పోచమ్మ తల్లి దేవాలయం 5వ వార్షికోత్సవ వేడుకలు సోమవారం నాడు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పోచమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో.. ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్టు తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమం లో పటాన్చెరు మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, పట్టణ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ఎట్టయ్య, నాయకులు తులసి దాస్, సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, పట్టణ పుర ప్రముఖులు, తదితరులు. పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లకు భూమిపూజ



**ఆందోల్ జూన్23 (సిరి న్యూస్) :** ఆందోల్ మండలం లో ఆందోల్ - జోగిపేట మున్సిపల్ పరిదిలో ఉన్న 10వ వార్డ్ లో ఇందిరమ్మ ఇండ్ల కు ముగ్గు పోసీ భూమి పూజ చేసిన 10వ వార్డ్ మాజీ కౌన్సిలర్ పట్లొళ్ళ రేఖ ప్రవీణ్ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు శ్రీ దామోదర్ రాజనర్సింహ ఆదేశాల మేరకు 10వ వార్డ్ లో మంజూరైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లుకు ముగ్గు పోశారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్ ఇస్తకర్, హౌసింగ్ డీ ఈ నారాయణ, గూడెం లక్ష్మణ్, అత్మ కమిటి డైరెక్టర్ చిట్యాల మధు, మహేష్, రాజు, మిర్దొడ్డి ప్రమీల, బస్వాపూర్ మల్లమ్మ, మనెయ్య, సర్జన్,సురేష్, దుర్గమ్మ, రత్నమ్మ, స్వరూప పాల్గొన్నారు.

# వన మహోత్సవం లక్ష్య సాధనకు కృషి




- అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) చంద్రశేఖర్

**సంగారెడ్డి ప్రతినిధి, జూన్ 23 (సిరి న్యూస్):** వన మహోత్సవం కార్యక్రమం కింద నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి స్థాయిలో సాధించేందుకు ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ , అధికారులకు సూచించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో వన మహోత్సవం కార్యక్రమంపై అన్ని శాఖల జిల్లా అధికారులతో అదనపు కలెక్టర్ సోమవారం డీ.ఎఫ్.ఓ శ్రీధర్, పిడి డిఆర్డిఓ జ్యోతి లతో కలిసి సమీక్ష నిర్వహించారు. ప్రధానంగా 2025-2026 వార్షిక సంవత్సరానికి ఆయా శాఖల వారీగా వన మహోత్సవం కింద నాటాల్సిన మొక్కలకు సంబంధించిన లక్ష్యాలను నిర్దేశించారు. ఆయా శాఖల వారీగా కేటాయించిన లక్ష్యాన్ని పూర్తి స్థాయిలో సాధించేందుకు చొరవ చూపాలని ఆయన అధికారులను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా గ్రామ పంచాయతీలు, మున్సిపల్ పట్టణాలలో మొక్కలు నాటేందుకు అనువైన ప్రాంతాలను గుర్తించాలన్నారు. వన మహోత్సవం ను ప్రాధాన్యత అంశంగా భావిస్తూ, నిర్ణీత గడువు లోపు లక్ష్యం పూర్తి చేసేలా అన్ని ఏర్పాట్లతో సన్నద్ధం అయి ఉండాలన్నారు. మండల ప్రత్యేక అధికారులతో పాటు, సూపర్వైజరీ అధికారులు క్షేత్ర స్థాయి పర్యటనకు వెళ్ళినప్పుడు తప్పనిసరిగా నర్సరీలను, వైకుంఠధామాలు, ప్రభుత్వ కార్యాలయాలను సందర్శించాలని అన్నారు. నాటిన మొక్కల స్థితిగతులను తప్పనిసరిగా పరిశీలన చేయాలని, వన మహోత్సవం అమలు తీరును పకడ్బందీగా పర్యవేక్షించాలన్నారు. నాటిన మొక్కలు ఏ స్థితిలో ఉన్నాయన్నది తెలియజేస్తూ వాస్తవ పరిస్థితులతో కూడిన నివేదికలు సమర్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అటవీ శాఖ అధికారులు ప్రతి గ్రామ పంచాయతీని విధిగా సందర్శించి మొక్కల పెంపకాన్ని పరిశీలించాలన్నారు. నాటిన మొక్కలకు జియో టాకింగ్ తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. ఎక్కడైనా మొక్కలు ఎండిపోయి ఆనవాళ్లు కోల్పోతే, అందుకు గల కారణాలను అన్వేషించాలని, ఆ తప్పిదాలు మళ్ళీ పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని హితవు పలికారు. చనిపోయిన మొక్కల స్థానంలో కొత్తగా మొక్కలను నాటాలని అన్నారు. గత సంవత్సరం మొక్కలు నాటిన ప్రదేశాలతో పాటు, ప్రస్తుత సంవత్సరంలో మొక్కలు నాటనున్న ప్రాంతాలలో తప్పనిసరిగా వివరాలతో కూడిన బోర్డులను ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పచ్చదనాన్ని పెంపొందించాలనే బృహత్తర సంకల్పంతో ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులను వెచ్చిస్తూ ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందున, నాటిన ప్రతి మొక్కను సంరక్షించేలా పకడ్బందీ చర్యలు చేపట్టాలని, అప్పుడే వన మహోత్సవం లక్ష్యం సిద్ధిస్తుందని అన్నారు. కేవలం గుంతలు తవ్వి, మొక్కలు నాటి, వాటికి నీటిని అందించడంతోనే సరిపెట్టు కోకుండా, ఫెన్సింగ్, మొక్కలకు సపోర్ట్ కర్రలను అమర్చడం వంటి వాటిపై కూడా దృష్టిని కేంద్రీకరించాలని సూచించారు. మొక్కల పెంపకం కోసం అందుబాటులో ఉన్న అన్ని వనరులు, కాంపోనెంట్లను సద్వినియోగం చేసుకోవాలని, తద్వారా ఉపాధి హామీ కూలీలకు పని దినాలు ఎక్కువ మొత్తంలో లభించడమే కాకుండా గ్రామ పంచాయతీలకు కూడా ఆదాయం సమ కూరుతుందని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. బ్లాక్ ప్లాంటేషన్ కు ప్రాధాన్యత ఇవ్వాలని, వచ్చే 2026 లో చేపట్టే వన మహోత్సవం కోసం ఇప్పటి నుండే నర్సరీలలో మొక్కల పెంపకం కోసం అవసరమైన ఏర్పాట్లు చేయాలని, సమగ్ర ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని సూచించారు. మున్సిపాలిటీ ల ఆధ్వర్యంలో కూడా నర్సరీ నిర్వహణ చేపట్టాలని కమిషనర్లను ఆదేశించారు. వన మహోత్సవం అమలులో నిర్లక్ష్యానికి తావు లేకుండా అంకిత భావం, సమన్వయంతో పని చేస్తూ నిర్ణీత లక్ష్యాల సాధనకు కృషి చేయాలని ఆయన అధికారులకు హితవు పలికారు. సమీక్షా సమావేశంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి

- బీజేపీ పార్టీ గుమ్మడిదల మండల అధ్యక్షులు చాకలి ఐలేష్

**గుమ్మడిదల రూరల్, జూన్ 23 (సిరి న్యూస్):** మండల పరిధిలోని గల ఛత్రపతి శివాజీ మహారాజ్ ఆవరణ ప్రాంగణంలో డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు గుమ్మడిదల మండల పరిధిలోని శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతిని తెలంగాణ రాష్ట్ర భాజపా పార్టీ అధ్యక్షులు జి.కిషన్ రెడ్డి పిలుపుమేరకు మరియు జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి సూచనల మేరకు గుమ్మడిదల మండల కేంద్ర పరిధిలో గల చత్రపతి శివాజీ మహారాజ్ ఆవరణ ప్రాంగణంలో డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతిని మండల బిజెపి పార్టీ అధ్యక్షులు కావలి ఐలేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉమ్మడి జిన్నారం మండలం భాజాప సీనియర్ నాయకులు ఇంద్రసేనారెడ్డి హాజరైనారు అనంతరం ఆయన మాట్లాడుతూ డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ దేశానికి చేసిన సేవలు కొనియాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ 11 సంవత్సరాల పరిపాలనలో ఏ సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారో వివరిస్తూ డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రం లోని అన్నారం మున్సిపల్ పరిదీ ప్రకృతి నివాసులో మరియు కానుకుంట గ్రామాలలో మొక్కలు నాటారు ఈ కార్యక్రమంలో గుమ్మడిదల మండల కమిటీ ఆర్గనైజర్ సెక్రెటరీ సరిగారీ వీరారెడ్డి సీనియర్ నాయకులు జైపాల్ రెడ్డి గుమ్మడీదల భూత్ అధ్యక్షులు ముత్యాలు గౌడ్ సోమల సత్యనారాయణ గంగా గౌడ్ నారాయణ మహమ్మద్ అన్వర్ వివిధ గ్రామాల భూత్ అధ్యక్షులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..



# బ్రిడ్జి నిర్మాణానికి సర్వే చేసిన జిల్లా అధికారులు



**రాయికోడ్, జూన్ 23 (సిరి న్యూస్):** మంత్రి దామోదర రాజనర్సింహ కృషితో బుదేరా నుండి సిరూర్ వరకు రోడ్డు నిర్మాణ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నయి. పెద్దలోడి నుండి సిరూర్ వరకు సీ.ఆర్.ఎఫ్ నిధులు 30 కోట్ల తో పనులు సాగుతున్నాయి. బొగులంపల్లి ప్రాజెక్టు సమీపంలో నిర్మిస్తున్న బ్రిడ్జిని జిల్లా ఇరిగేషన్ ఈఈ విజయ్ కుమార్ ఆర్.అండ్.బి డీ.ఈ.ఈ రవీందర్, ఇరిగేషన్ డీ.ఈ.ఈ రాజ్య లక్ష్మి తో కలిసి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వే చేసి బ్రిడ్జి నిర్మాణానికి సర్వే అంచనా వేశారు. ఉన్నతాధికారులకు నివేదిక అందజేస్తామన్నారు. కార్యక్రమంలో పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# చంద్రమౌళీశ్వరుడికి పుష్పాభిషేకం



**నారాయణఖేడ్ జూన్ 23 (సిరి న్యూస్) :** వెంకటాపూర్ చౌరస్తాలో గల శ్రీ భక్త మార్కండేయ ఆలయంలో సోమవారం చంద్రమౌళీశ్వరుడికి ప్రత్యేక అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రత్యేక అభిషేకం, మహాహారతి నిర్వహించగా మహిళ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం భక్తులు చంద్రమౌళీశ్వరుడికి పుష్పార్చన,హనుమాన్ చాలీసా, గీతా పారాయణం, లలితా సహస్ర నామావళి కార్యక్రమాలు కొనసాగించారు. కాగా ప్రతి సోమవారం భక్త మార్కండే ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు పద్మశాలి కుల బాంధవుల ఆధ్వర్యంలో,భక్తుల సమక్షంలో వైభవంగా నిర్వహిస్తున్నారు. శ్రీ భక్త మార్కండేయ ఆలయ కమిటీ, సమస్త పద్మశాలి సంఘం నారాయణ్ ఖేడ్ వారి ఆధ్వర్యంలో అన్నదాన ప్రసాద కార్యక్రమం చేపట్టారు.

# పర్యాటక కేంద్రం ఏర్పాటుతో ఈ ప్రాంతం అభివృద్ధి

- జిల్లా గ్రంథాలు సంస్థ చైర్మన్ అంజయ్య



**రాయికోడ్, జూన్ 23 (సిరి న్యూస్) :** పర్యాటక కేంద్రం ఏర్పాటుతో ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య అన్నారు. బుదేరా నుండి సిరూర్ వరకు మంత్రి దామోదర రాజనర్సింహ ప్రత్యేక కృషితో నూతన రోడ్డు నిర్మాణ పనులు వేగవంతంగా సాగుతున్నాయని, అందులో భాగంగా బొగులంపల్లి ప్రాజెక్టు, హస్నాబాద్ సమీపంలో పర్యటక కేంద్రం ఏర్పాటు కానుందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య అన్నారు. సోమవారం పర్యాటకం కానున్న ప్రాంతాన్ని మండల నాయకులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి దామోదర్ ప్రత్యేక చొరవ తీసుకుని నియోజక వర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో పలువురు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.